

8వ పేజీలో...

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలుతున్న..

# గులాబీ దళం

బీఆర్ఎస్ పాతికేళ్ల ప్రస్థానం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 27, ఏప్రిల్ 2025 16 పేజీలు





# సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి




- జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవిత నాయుడు

**కొత్తగూడెం, ఏప్రిల్ 26 - ప్రభాతవార్త:**
సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, ఫుట్ బాల్, వాలీబాల్, ఉషు/కరాటే, డ్రాయింగ్ మొదలగు వివిధ క్రీడా విభాగాలలో ఈ నెల 26 నుంచి వచ్చేనెల 20వ తేదీ వరకు జరిగే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం ప్రకాశం స్టేడియంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్అండ్ పిఎం కవితనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బాల బాలికలు ఎంతో విలువైన ఈ వేసవి సెలవులను వృధా చేయకుండా, మానసిక ఉల్లాసానికి, సృజనాత్మకు, శారీరక ధృడత్వానికి ఎంతో ఉపయోగపడే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ వేసవి శిక్షణా శిబిరంలో అనుబవజ్ఞులైన శిక్షకులచే అథ్లెటిక్స్, బాక్సింగ్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఉషు/కరాటే క్రీడా శిక్షణ ప్రతి రోజు ఉదయం 6.00 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5.30 గంటల 7.00 గంటల వరకు డ్రాయింగ్ శిక్షణ, ఉదయం7.00 గంటల నుండి 8.30 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవిత నాయుడుతో పాటు ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.పితాంబరరావు, కార్పొరేట్ సిఎంఓఏఐ సెక్రటరి ఆర్.కేశవరావు, సీనియర్ పిఓ స్పోర్ట్స్ మేనేజర్, హనరరీ సెక్రటరి టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ ( పర్సనల్) కె.ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్ నెట్, వెల్ఫేర్ పిఎ వర ప్రసాద రావు, శిక్షకులు, బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి...

### కాల్పులు విరమించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో ర్యాలీ

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**
ఆపరేషన్ కగారు పేరుతో దేశంలోని సొంత పౌరులపై సైన్యం యుద్ధం చేయడం బాధాకరమని నక్సల్స్ శాంతి చర్చలకు పిలవాలి అంటూ కోరుకున్నందున వారితో వెంటనే చర్చలు జరపాలని వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని శాంతి చర్చలకు చొర చూపాలని ఆయా పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. సిపిఐ ,సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, తో పాటుగా పలు రాజకీయ పార్టీలు విద్యార్థి సంఘాలు పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూమధ్య భారత దేశంలోని దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపివేయాలని ఆదివాసులపై జరుగుతున్న మరణ హోమాన్ని దాడిని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు . గత నాలుగు రోజులుగా కర్రిగుట్టలో మావోయిస్టులు ఉన్నారు అనే




సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల బలగాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ఆపరేషన్ను వెంటనే వెనక్కి పంపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. తన దేశ పౌరుల పైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని దేశ సరిహద్దుల్లో ఉండాల్సినటువంటి సైనికులు దండకారణ్యంలో ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామీకం అన్నారు. మరొక ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించారు. కానీ ప్రభుత్వ వైపు నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడం వెనుక కార్పొరేట్ శక్తులు,బహుళ జాతి కంపెనీలు ఉన్నాయన్నారు. ఈ దేశ సంపదను కాపాడుకోవడం కోసం ఆదివాసులకు మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలు జరపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి విక్రమ్, ఎర్ర శ్రీనివాస్,సిపిఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, పోటు కళావతి, శివరామకృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,జిల్లా నాయకులు లక్షీ ్మనారాయణ తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, సర్దార్,ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ జిల్లా కార్యదర్శి నాగరాజు, తెలంగాణ పీపుల్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి,జిల్లా నాయకులు కే.వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర నాయకులు బాబురావు, తాళ్లూరు వేణు, రాష్ట్ర నాయకులు విజయ్, సామాజిక ఉద్యమకారులు అరవపల్లి విద్యాసాగర్, గుంతెటి వీరభద్రం, పేల్లూరి విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ,విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు అజిత్ పాషా, నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్, దాసరి శ్రీను, దశరథ చావ రమేష్, రవి, సుభాను, కళ్యాణం వెంకటేశ్వరరావు, పరకాల లక్షి ్మ, గాంధీ, మోహన్ రావు, ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ రెహమాన్,పాషా పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా నేరాల కట్టడకి సెక్టార్ పోలీసింగ్

### కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాలు

**క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో నేరాల కట్టడకి సెక్టార్ పోలీసింగ్ వినియోగించాలని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు, శనివారం ఖమ్మంలోని జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి సమీక్ష సమావేశం నిర్వహించారు, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో చర్చించారు, సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు, శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమంతంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు, నేరాలు అడ్డుకోవడంతో పాటు ఏ క్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని కోరారు, ప్రధానంగా గ్రామాల్లో ప్రదర్శనలో సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చి అనర్థాలపై ప్రజలను చైతన్యపరచాలన్నారు, వీటివల్ల సమాజంలో జరిగే అనర్థాలపై కట్టుదిట్టమని నిఘాతం అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు, ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాల పాటించ వళ్ల బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు, అసాంఘిక కార్యకలాపాలపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టి రాత్రి సమయాల్లో ఏటీఎం కేంద్రాలు బ్యాంకులను సందర్శించి బస్టాండ్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో తనిఖీలు వేగ వంతం చేయాలన్నారు, పోలీస్ స్టేషన్ వారిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదుల తక్షణమే స్పంది ంచి న్యాయం జరగటానికి కృషి చేయాలని సూచనలు చేశారు, ఈ సమావేశంలో సిసిఆర్బి ఎసిపి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ స్వామి పాల్గొన్నారు,

## మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు

**చర్ల , ఏప్రిల్ 26,( ప్రభాతవార్త ) :**



139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్యకర్తల సమావేశం జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ భద్రాచలం డివిజన్ లోని అన్ని అనుబంధ సంఘాల కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవం మేను ను వాడ వాడాలా గ్రామ గ్రామాన జండాలని ఎగరవేసి జయప్రదం చేయాలని ప్రదర్శన నిర్వహించాలని కోరారు. పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి శ్రమ దోపిడీ నుండి శాశ్వతంగా విముక్తి కావాలన్నా కార్మికుల లక్ష్యాన్ని పునరుద్ఘటించిన రోజే మేడే అని అన్నారు. రోజుకు 8 గంటల పని దినం కోసం 1880 నుండి సాగిన పోరాటం 1886 మే 1న చికాగో నగరంలో జరిగిన మహత్తర ప్రదర్శనలో యాజమాన్య గుండాలు జరిపిన కాల్పుల్లోచనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన బట్టలే ఎర్రజెండాలై నేటికీ ప్రతి మేడే రోజున జండాను ఎగరవేస్తున్నామని డివిజన్లోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు తమ కార్యాలయాల్లో అడ్డాల్లో మేడే దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్య వర్గ సభ్యులు మాజీ సర్పంచ్ నూప తిరుపతిరావు మాజీ యంపిటిసి సభ్యులు పాలంచ రామారావు నానిపల్లి భద్రం మాజీ సర్పంచ్ మల్లం నాగేశ్వరరావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియు సి ) మండల కార్యదర్శి గుంజి మాల్యాద్రి హమాలివర్కర్స్ యూనియన్ ఎస్.కే ఖాజా నంబూరి నాగేశ్వరరావు అనిల్ సాయిల తిరుపతిరావు రాజేష్ సత్యనారాయణ రవి యాకయ్య ఆదినారాయణ అనసూయ ఆదిలక్ష్మి మంగమ్మ వెంకట్రావు సీతారాములు చల్లా లక్ష్మీనారాయణ కోటి ముత్యాలరావు కట్టం నాగేశ్వరరావు కోడిరెక్కల రాజారావు నాగరాజు రాంబాబు రామారావు సాయి కన్నయ్య దేవయ్య సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా రహిత సమాజం కోసం కలిసికట్టుగా పని చేద్దాం

**- ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఎస్‌బీ సీఐలు రాజిరెడ్డి, హనోక్**

ఖమ్మం ఏప్రిల్ 26, ప్రభాత వార్త:

తలసేమియా రహిత సమాజం కోసం కలిసికట్టుగా పనిచెద్దామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఎస్బీ సీఐలు రాజిరెడ్డి, హనోక్ పిలుపునిచ్చారు. మే 8 ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని రితన్య ఆసుపత్రిలోని సంకల్ప తలసేమియా డేకర్‌సెంటర్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, చిన్నారులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి మే 8 వరలకు సంకల్పం సంస్థ పలు కార్యక్రమాల ద్వారా తలసేమియాపై ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. చిన్నారుల పాలిట శాపంగా మారుతున్న తలసేమియా వ్యాదిని అరికట్టేందుకు సమాజాలను ఏకం చేయడం సంస్థ గొప్పదనమని అన్నారు. సంకల్పకు ప్రతి వర్గం నుండి సహకారం అందించాలని కోరారు. తమ శాఖ ద్వారా చిన్నారులకు అవసరమైన సమయాల్లో రక్తదానం చేస్తామని తెలిపారు. చిన్నారులు క్రమం తప్పకుండా మందులు వేసుకుంటూ వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.రవిచంద్ర, పి.పావని, పి.అనిత తదితరులు పాల్గొన్నారు.








# మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 26 ప్రభాత వా ర్త :

కేంద్రంలో ఉన్న మోడీ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సి వెంకటేష్ డి శ్రీనివాసరావుపిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం నగరంలో హమాలీ జనరల్ బాడీ సమావేశంలో వారుపాల్గొని వారు మాట్లాడుతూ..కేంద్రంలోని మోడీ, ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం ఆదానే అంబానీలకు ప్రభుత్వ పరిశ్రమలను అప్పనంగా కట్టబెడుతుందని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ పేరుతోటి కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కట్టపెట్టడం వల్ల కార్మికులను ఉద్యోగాల నుండి బలవంతంగా తొలగిస్తున్నారని ఫలితంగా వారు నిరాశ్రయులవుతున్నారని కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారుఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని పని భద్రతను కల్పించాలని వారు డిమాండ్ చేశారు . పెరుగుతున్న ధరలు కనుగుణంగా కార్మికుల వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం ఏరియా అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ భానోత్ రవి బి రమేష్, కే శ్రీను కే తిరుపయ్య శోభన్ కృష్ణ బజార్ తదితరులు పాల్గొన్నారు.




# వేడుకగా యస్.బి.ఐ.టి. కళాశాల వార్షికోత్సవం

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 26, ప్రభాత వార్త:

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనివర్శిటి ప్రొఫెసర్ డాక్టర్ అప్పారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సరంలో కళాశాల సాధించిన ప్లేస్మెంట్స్ జాతీయ స్థాయిలో యస్.బి.ఐ.టి. కనబరచిన ప్రతిభను విని సంతోషించానని, భవిష్యత్తు తరం కళాశాల నుంచే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. తదనంతరం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ. ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, విద్యార్థి ఎదుగుదలను ఇది నిర్ణయిస్తుందని తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షలు,,

**కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు,,**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు,,**

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 26 ప్రభాతవార్త :



తెలంగాణ మోడల్ స్కూల్స్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షలు దృష్టిలో పెట్టుకొని ఆదివారం విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు తెలిపారు, ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు, 20 25. 26 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ పరీక్షలు జరుగుతున్నట్లు వివరించారు, అదేవిధంగా 7 నుండి10 పదవ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల కూడా పరీక్షలు జరుగుతున్నాయని చెప్పారు,27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు పరీక్షలు జరుగు కేంద్రాల ప్రాంతాల్లో ఈ సెక్షన్ అమల్లో ఉంటాయని హెచ్చరించారు, పరీక్షా కేంద్రాల సమీపంలో ఐదుగురు మించి ఎక్కువగా కనిపించిన ఎడల కట్టని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, ఈ సమయంలో ఇంటర్నెట్లు జిరాక్స్ సెంటర్లో స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని 200. మీటర్ల దూరంలో ఎవరు కనిపించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# వికాస వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 26 ప్రభాత వార్త:



పహల్గాం ఉగ్రవాదులదాడికి నిరసనగా వికాస వేదిక సాహితీ సంస్థలో ఖమ్మంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు మయూరి సెంటర్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు కవులూ రచయితలుకొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్రపంచశాంతి వర్ధిల్లాలి. ఉగ్రవాద దాడులను నిరసించారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా ఖబర్దార్ ఖబర్దార్ అని నినాదాలు చేశారు. ఈ ప్రదర్శన లో వికాస వేదిక సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆంగో జయ వాసు వేదిక ఉపాధ్యక్షులు మలిశెట్టి కృష్ణమూర్తి భారతి శ్రీనివాస్ గాజుల వసంత రెంటాల చిన్న హుస్సేన్ గరిడేపల్లి శోభనాద్రి మందుల వీరభద్రం పంజాల ఐలయ్య తులసీదాస్ వికాస వేదిక గౌరవాధ్యక్షులు బుక్క సత్యనారాయణ తదితర కవులు రచయితలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా న్యాయమూర్తి శాంతిలత కు వీడ్కోలు

ఖమ్మం లీగల్,ప్రభాతవార్త :



ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బార్ అసోసియేషన్ హాల్ లో సన్మానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ పాల్గొని, ప్రసంగించారు. గవర్మెంట్ ఉద్యోగికి బదిలీ సహజం అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ న్యాయమూర్తి సేవలను కొనియాడారు. అనంతరం న్యాయమూర్తి కి బార్ సభ్యులు ఘనంగా ఆమేను సన్మానించారు. కొత్తగా రెండవ అధనపు సీనియర్ సివిల్ జడ్జి మురళి మొహన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో న్యాయాధికారులు కె. ఉమాదేవి, శీనయ్య, అపర్ణ, ఎం.కల్పన, కాసరగడ్డ దీప, బిందు ప్రియా బి. రజని, నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ కార్యదర్శి గద్దల దిలిప్ కుమార్, వివిద న్యాయవాద సంఘాలు ఐలు, ఐఎఎల్ , టిడిపి, బిఆర్ఎస్, కాంగ్రెస్, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగ్రవాదం నశించాలి.... మానవత్వం వర్ధిల్లాలి

**-ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ...!**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




భద్రాచలంకాశ్మీరులో మారణహోమం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఉగ్రవాదం నశించాలని, మానవత్వం వర్ధిల్లాలి అని ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ షఫీ, మున్నా, అజీమ్, సలీం, ఫిరోజ్ తదితర మజీద్ కమిటీ పెద్దలు ఆకాంక్షించారు. శనివారం కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా మృతులకు సంఘీభావ శాంతి ర్యాలీని పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి యుబీ సెంటర్ మసీద్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం లౌకిక దేశంగా విరాజిల్లుతుందని, భారతదేశంలోని పౌరులందరూ కులమతాలకు అతీతంగా సోదర భావంతో ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న భారత దేశంలో ఉగ్ర దాడులను సహించేది లేదని అన్నారు. కాశ్మీరు అందాలను తిలకించేందుకు వచ్చిన పర్యటకులపై విచక్షణారహితంగా దాడులు చేసి హత్య చేసిన ఉగ్రముఖలను కఠినంగా శిక్షించాలని కోరారు. అదే సందర్భంలో పర్యటకులకు కల్పించే భద్రత వైఫల్యాలపై కూడా మరోసారి సమీక్షించి సంధ్యాత్మక ప్రదేశాలలో భద్రత నిఘా పెంచాలని కోరారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి ఏ ఒక్క మతానికో కులానుకో చెందినది కాదని యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణించి ఉగ్రవాదం ఏ మతంలో ఉన్న అంతమొందించాల్సిందేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి భారతీయులందరూ మద్దతుగా నిలుస్తారని అందులో ఏ సందేహం లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఉగ్ర మొక్కలు చేసే విచ్చిన కఃర చర్యలను మతాల మధ్య చిచ్చులు పెట్టే ఆయుధంగా వాడుకోవద్దని కోరారు. సర్వర్ ఆలీ భాష, మస్తాన్ అలీ, సుభాని, జాకీర్ కరిముల, అలీ ఖాన్, అసాద్, సుభాన్, అక్బర్ తదితర మైనార్టీ ముస్లిం నాయకులు ర్యాలీలో అగ్రభాగాన్ని నిలిచి కొవ్వొత్తులు పట్టి మతసామరస్యం వర్ధిల్లాలి ప్రపంచశాంతి వర్ధిల్లాలి ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేయగా ముస్లీం వమిళలు జాతీయ జెండా పట్టి ర్యాలీలో పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం జీవకోటికి మనుగడ

**-పంటల పలాలను పొందండి**
**-పచ్చిరొట్టను భూమికి వదలండి**



**బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 27, ప్రభాత వార్త:**
సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయాన్ని ప్రారంభించి ఆరోగ్యంగా పాటు ఆదాయాన్ని పొందాలని ఏడిఏ తాతారావు అన్నారు. మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో రైతు ఉగాది నర్సి రెడ్డి యాసంగి పండించిన అనంతరం వరి దుబ్బులు కాల్చకుండా నీరు పెట్టి భూమాతకి అందించే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రైతులతో మాట్లాడుతూ పంట పొలాలకు రసాయన ఎరువులు వాడి భూమి సారం దెబ్బతినేలా వ్యవసాయం చేస్తున్నారని అలాంటి వ్యవసాయాన్ని చేయటంతో జీవన మనుగడ అంతమయ్యే సూచనలు ఉన్నాయని అలాంటి అలవాట్లు రైతులు అవలంభించకుండా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయాన్ని ఇచ్చేసి ఆరోగ్యమైన జీవితాలను పొందాలన్నారు. కోట్లు సంపాదించిన ఆరోగ్యం కంటే గొప్ప సంపద ఏమీ లేదని అలాంటి శాస్త్రీయ పద్ధతి ద్వారా వ్యవసాయాన్ని చేయాలని సూచించారు. పంట ద్వారా వచ్చే ఫలాలను రైతులు అనుభవించి మిగిలిన కాడలు పచ్చి రొట్టెను భూమిలో ఎరువుగా ఉపయోగించే విధంగా రైతులు సాగు చేయాలని కోరారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ఆరోగ్యం సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షతో ప్రతి రైతు కూడా సేంద్రియ ఎరువులతో పాటు పంట మార్పిడి చేసి తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం వచ్చే వ్యవసాయాన్ని నమ్ముకొని ముందుకు పోవాలని సూచించారు. . గాదే నర్సిరెడ్డి అనే రైతును ఆదర్శంగా తీసుకొని సేంద్రియ ఎరువులతో వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరు కూడా చేయాలని రసాయనాలు వాడకలు తగ్గించి పెసర, జీలుగు, జనుము లాంటి పచ్చిరొట్ట ద్వారా బలాన్ని ఇచ్చే వాటిని వాడి పంటకు ముందు దమ్ము చేసుకుంటే భూసారం పెరుగుతుందని భూమాతకి రైతులు ఇచ్చే బలం అని అన్నారు. యువ రైతులు రాబోయే తరాలకు సేంద్రియ వ్యవసాయాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, ఏఈఓ , సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండ రెడ్డి, తోకల అనిత, బంజార మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, రైతులు వెంకట్రామిరెడ్డి, బోరెంశీను, మేకల నాగం, ఈశ్వరయ్య, శ్రీనివాసరావు, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, యువ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రి దేవస్థానంలో ఉగ్రవాదం నశించి ..

**-దేశం సుభిక్షంగా ఉండాలని శ్రీరామరక్షా స్తోత్రం పారాయణం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసి చంపడాన్ని నిరసిస్తూఉగ్రవాదం పూర్తిగా నశించి భారత దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రపంచ దేశాల్లో ఉన్న మన హిందువులు క్షేమంగా ఉండాలని కోరుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శనివారం ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున స్థానాచార్యులు వారి ఆధ్వర్యంలో ఆలయ పరిపాలనా సిబ్బంది, పదవీ విరమణ ఉద్యోగులు,భక్తులు పాల్గొని శ్రీ రామ రక్షా స్తోత్రం పారాయణం నిర్వహించారు. అదేవిధంగా భద్రాచలం దేవవస్థానానికి వచ్చే భక్తులను తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, బాంబ్ స్క్వాడ్ బృందం దేవస్థాన ప్రధాన ద్వారంల వద్ద క్షుణంగా తనిఖీలు నిర్వహించారు.



## భద్రాచలం పోలీసులకు రివార్డుల పంట

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా రివార్డులు వరించాయి. పలు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న భద్రాచలం చెక్‌పోస్టు మీదుగా తరలి వెళ్తున్న గంజాయి రవాణాను అరికట్టుటకు విశేష పాత్ర పోషించినందుకు గాను రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ శనివారం రివార్డులను అందజేశారు. భద్రాచలం ఎస్–1గా విధులు నిర్వర్తించిన జీ.విజయలక్ష్మి, పట్టణ ఎస్సైగా విధులు నిర్వహించి ట్రాఫిక్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న మధుప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వహిస్తున్న భాస్కరరావు, సురేందర్‌లు రివార్డులను అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 65 మంది పోలీసులు ఎంపికవ్వగా ... భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 35 మంది పోలీసులు రివార్డుకు ఎంపికయ్యారు. కాగా ... ఎంపికైన పోలీసు అధికారుల్లో ఏకైక మహిళా పోలీసు అధికారిణిగా జీ.విజయలక్ష్మి ఉండడం విశేషం. ఈ సందర్భంగా పలువురు భద్రాచలం పట్టణ ప్రముఖులు, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది రివార్డుకు ఎంపికైన వారిని అభినందించారు.



## ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి చేయూత సేవలు అభినందనీయం

**-ఎంపీడీవో జములా రెడ్డి**

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ కార్యాలయంలో చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు గ్రామపంచాయతీల పారిశుద్ధ కార్మికులకు ఇన్సూరెన్స్ పట్టాలు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అన్ని పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు మొరంపల్లి బంజర్ చేయూత ట్రస్ట్ సౌజన్యంతో పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ లు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. గత ఏడాదిన్నర కాలంలో చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. విద్య వైద్య రంగాలలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడుతూ ఆర్థిక సహాయం అందించడం వాటితో పాటు నిరుపేద కుటుంబాలలో ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా చేయూత ట్రస్ట్ నుంచి చేపట్టం మానవత్వానికి మారుపేరుగా చేయూత ట్రస్టు నిలబడటం ప్రతి ఒక్కరు అదృష్టంగా భావించాలన్నారు. నిరుపేద నిరుద్యోగుల కోసం త్వరలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసి కోచింగ్ కు అవసరమైన విలువైన డిక్షనరీలు గ్రంధాలయంలో అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని చేయూత ట్రస్ట్ తో పాటు నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ కూడా గత 11 సంవత్సరాల నుండి విశేష సేవలు అందిస్తూ జిల్లాలోనే మంచి గుర్తింపు పొందిందని వారు గుర్తు చేశారు. అభాగ్యులకు అండగా మొరంపల్లి బంజర్ లో ఉన్న ట్రస్టులు పనిచేయటం అభినందనీయమన్నారు. అనంతరం జిల్లాలో మొదటి స్థానం మొరంపల్లి బంజరు గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ముందుండటం తో మండల అభివృద్ధి అధికారి జమల రెడ్డికి పంచాయతీ కార్యదర్శి భవానికి ట్రస్ట్ బృందం శాలువా కప్పి మెమొంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మి,చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, నేస్తం ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి, చేయూత ట్రస్టు గౌరవ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి రాజేష్, సహాయ కోశాధికారి గాదె నర్సిరెడ్డి, చైయూత ట్రస్టు సభ్యులు కిషన్, శనగ మల్లేశ్వరరావు, బాలు, వెంకటరామిరెడ్డి, ఆదిరెడ్డి, నాగిరెడ్డి, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ సబ్‌జైలును సందర్శించిన న్యాయమూర్తి శివనాయక్



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
భద్రాచలంలోని స్పెషల్ సబ్‌జైలును భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి వీ.శివనాయక్ శనివారం సందర్శించారు. ఖైదీలకు అందుతున్న వసతులు, భోజన సదుపాయాన్ని స్వయంగా ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఖైదీలు భోజనం చేసే విధానాన్ని పరిశీలించి, ఆహార పదార్థాలను రుచి చూశారు. ఎక్కువ రోజులు జైలులో ఉన్న వారు ఎవరైనా ఉన్నారా అని ఖైదీలను ఆరా తీశారు. ఎవరికైనా ఉచిత న్యాయవాదిని నియమించాలా అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్‌ను అభినందించారు.

## విస్తృతంగా అసైంప్టోమాటిక్ ఫీవర్ సర్వే

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అచ్యుతాపురం గ్రామంలో డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అసైంప్టోమాటిక్ ఫీవర్ సర్వే (ఎటువంటి లక్షణాలు లేకుండా మలేరియా కలిగి ఉండుట) ఫీవర్ సర్వేను శనివారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద రక్త పరీక్షలు, పరిసరాల పరిశుభ్రత గురించి, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఆర్‌డీటీ (ర్యాపిట్ డయగ్నోస్టిక్ టెస్ట్)ను 222 మందికి రక్త పరీక్షలు జరుపగా ఎవరికి మలేరియా సోకలేదని నిర్ధారించుకున్నారు. అదేవిధంగా చెరుపల్లి, కొత్తూరు, గుర్రాలబైలు, రేగుంట, కొమ్మనాపల్లి, గద్దమడుగు, పత్తిపాక గ్రామాలలో చేయాల్సి ఉందని డా.పుల్లారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాగర్, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్‌గౌడ్, ఆశా కార్యకర్త రమణ పాల్గొన్నారు.
నాయకుడు, మురలా డానియల్ ప్రదీప్, కార్మిక విభాగం నాయకులు చిట్టిమల్ల అనిల్ కుమార్ ఉన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ లో సీట్లు సాధించిన బ్రిలియంట్ విద్యార్థులు

**సారపాక, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



ఏకలవ్య మోడల్ స్కూల్ శనివారం వెల్లడించిన ఫలితాలలో సీటు సాధించిన స్థానిక సారపాక బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు బి.కార్తీక శ్రీ, కే.హర్ష గగన్ లను బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డా: బి ఎన్ ఆర్, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచం లో విజయం సాధించాలంటే క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కార్తిక శ్రీ తండ్రి రాజేందర్ ఉద్యోగరీత్యా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్నా రు. తన కూతురు కి సీటు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారికి వినతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం లో పలు గ్రామాలలో తక్కువ వోల్టేజ్ సమస్యను వెం టనే పరిష్కరించాలంటూ ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్)కు దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఎన్నో రోజులుగా తక్కువ వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సరఫరాలో నిరంతర ఆటంకాలు సంభవిస్తున్నాయని, విద్యార్థులు, రైతులు, వ్యాపారవేత్తలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వెంటనే చర్యలు తీసుకుని తగిన పరిష్కార చర్యలు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ, మెట్టుపల్లి నటరాజ స్వామి, సీనియర్ నాయకులు శిరపు అప్పలరెడ్డి,టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా,డింగి సందీప్ రెడ్డి,అల్లాడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేడేను జరుపుదాం

- వాడవాడలా మేడే జెండా ఎగరాలి
- అమానవీయ ఉగ్రదాడి ఖండిద్దాం
- మండలాల కౌన్సిల్ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా




**కొత్తగూడెం, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:**

కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మారుస్తూ కార్పొరేట్ జపం వల్లిస్తున్న కేంద్రంలో కార్పొరేట్ ప్రభుత్వాన్ని తట్టిలేపేవిధంగా మేడే ఉత్సవాలు జరుపుకోవాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి కమ్మవారి కల్యాణమండపంలో జరిగిన కొత్తగూడెం టౌన్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల సిపిఐ కౌన్సిల్ సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలకులెవరైనా కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలనా సాగిస్తున్నారని ఆరోపించారు. కార్మికులు, ఉద్యోగుల హక్కులను వాడా పారిశ్రామిక, కార్పొరేట్ల కోసం నిర్వీర్యం చేస్తున్నారని, దేశ సంపదను సృష్టిస్తున్న కర్మవర్గ చట్టాల అమలు కోసం ఎర్ర జెండాను చేతబట్టుకొని పోరాడాలన్నారు, ఐక్య పోరాటాలే సమస్యలకు పరిస్కారం మార్గమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ అల్లర్లకు తెరలేపుతోందని, మందబలంతో అడ్డగోలు చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జగిరినా ఉగ్రదాడి అమానవీయమని, దీని ప్రతిఒక్కరు ఖండించాలన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న సిపిఐ స్వాగతిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో, బస్తీలో, కార్మిక క్షేత్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం మేడే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మండలాల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, బొర్రా కేశవరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి వీరాస్వామి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, మాతంగి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:**

జిల్లాలోని సుజాత నగర్ దాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రారంభించే కార్యక్రమం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, కొత్తగూడెం శాసనసభ్యులు గౌరవనీయులైన కూనంనేని సాంబశివరావు ఇరువురి చేతుల మీదులుగా ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా గౌరవ కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రతి రైతు ఇంకుడు గుంతలను తమ పొలంలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న బోనస్ పొందాలంటే, దాన్యం శుభ్రపరిచి కొనుగోలు కేంద్రమునకు తీసుకురావాలని అన్నారు. గౌరవ శాసనసభ్యులు శ్రీ కునంనేని సాంబశివ గారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా దాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొనుగోలు నిర్వాహకులు నిర్వహించాలని, ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే బోనస్ కాలంలో అదే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటుతరువాత సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు మాట్లాడుతూ... కొత్తగూడెం సొసైటీ పరిధి లోగల రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి మొత్తం 12 వరి దాని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలియజేస్తూ, కచ్చితంగా ప్రభుత్వం మద్దతు ధర పొందాలంటే రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరిచి, 17 వచ్చినాక తినివీ గారి టోకెన్ తీసుకోవాలని అలాగే ప్రభుత్వం మద్దతు ధర సన్నాలకి రూ. 2320/ రూపాయలు, కామన్ వెరైటీస్ కి రూ 2300/ చొప్పున ప్రభుత్వ మద్దతు ధర ఒక క్వింటాకు అలాగే సన్నాలకి అదనంగా క్వింటాకు రూ 500/ రూపాయలు బోనస్ వస్తుందని తెలియజేశారు, పోయిన ఖరీఫ్ సీజన్లో మా కొత్తగూడెం సొసైటీ పరిధిలోని సుమారు 1042 మంది రైతులకు గాను నాలుగు కోట్ల రూపాయలు బోనస్ చెల్లించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సుజాతనగర్ మండల ఎమ్మార్వో శిరీష, డిటి మహేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ కార్యవర్గ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, ఏవో నర్మదా, సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, కర్ణాటక రామచందర్రావు, తిట్ల విజయ కుమారి, పోటు వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, మానిటరింగ్ అధికారి సోమయ్య, ఏఈఓ శరత్ చంద్ర, నరసింహారావు, ప్రనూష, కాంగ్రెస్ సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, రైతు నాయకులు, రైతు లింగం లక్ష్మయ్య, తాళ్లూరి ధర్మారావు, రైతునాయకులు రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు భారత్ సమ్మిట్‌లో విశేష ఆదరణ

- కలెక్టర్ ఆలోచనతో శిల్పారామంలో ప్రత్యేకమైన ప్రదర్శన స్టాల్స్
- సాంప్రదాయ గద రూపం ఆకర్షణగా.. మహిళా ఉత్పత్తులకు పెరుగుతున్న ఆసక్తి.



**కొత్తగూడెం, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు విస్తరిస్తున్న అవకాశాలు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశానుసారం ఆదివారం హైదరాబాద్ శిల్పారామంలో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళల ఉత్పత్తులకు ప్రత్యేకంగా స్టాల్‌లు ఏర్పాటు చేశారు. గతంలో, కలెక్టర్ ఆలోచన మేరకు, మార్చి 9న హైదరాబాద్ మాదాపూర్‌లోని నాలెడ్జి సిటీలో నిర్వహించిన "రన్ ఫర్ హర్" కార్యక్రమంలో కూడా జిల్లా మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించి విశేష ఆదరణ పొందిన విషయం తెలిసిందే. ఈ అనుభవంతో మరింత ప్రేరణ పొందిన మహిళలు, ఇప్పుడు భారత్ సమ్మిట్‌లో మరింత విస్తృత స్థాయిలో తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఏ నుండి మహిళా సమాఖ్యలకు చెందిన మహిళలు హాజరై, ఎల్లందు పిండివంటల ప్రదర్శన చేశారు. అదేవిధంగా వెదురు మరియు సిమెంట్‌తో తయారు చేసిన సంప్రదాయ గదలు, కోయ కల్చరల్ ఆర్ట్స్ అండ్ వుడ్ క్రాఫ్ట్స్ తయారు చేసిన వివిధ ఉత్పత్తులు కూడా ఈ స్టాల్‌లో ప్రదర్శించబడ్డాయి. జిల్లా కలెక్టర్ సొంత ఆలోచన మేరకు, వ్యాయామానికి ఉపయోగించే విధంగా వెదురు మరియు సిమెంట్ మిశ్రమంతో రూపొందించిన ప్రత్యేకమైన గదలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ వినూత్న రూపకల్పన సందర్శకులను విశేషంగా ఆకర్షించింది. శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌లకు మంచి స్పందన లభించినట్లు దీళిదీతి దీశిలీ నాగజ్యోతి తెలిపారు. మహిళలు మరియు గదల తయారీదారుడు కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్పత్తుల ప్రదర్శన ద్వారా భద్రాద్రి కొత్తగూడెం ప్రతిష్టను మరింత పెంచారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# చాతకొండ బెటాలియన్‌లో ఎస్‌డీఆర్ఎఫ్ ప్రారంభం

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:**



ఇటీవల 100 మంది 6వ బెటాలియన్ పోలీస్ సిబ్బంది తమిళనాడు, ఒడిస్సా, విజయవాడ ఎన్‌డీఆర్ఎఫ్ శిక్షణ కేంద్రాలలో ఎస్‌డీఆర్ఎఫ్ శిక్షణ పూర్తి చేసుకోని వచ్చి తెలంగాణ ఎస్‌డీఆర్ఎఫన నోడల్ ఇన్చార్జ్ ఎన్.వి సత్య శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో, 6వ బెటాలియన్ కమాండంట్ డి .శివ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో బెటాలియన్ ఎస్‌డీఆర్ఎఫ్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పోలీస్ సిబ్బంది వీధుల గురించి ఎక్కడ ఏ విధమైన విపత్తులు, ప్రమాదాలు , వరదలు, సంభవించిన మన ఎస్‌డీఆర్ఎఫ్ ముందుండి ప్రజలను కాపాడలనే ఉద్దేశంతో మనం ఈ రోజు నూతన ఎస్‌డీఆర్ఎఫ్‌ను ప్రారంభించడం జరిగింది. తదనంతరం వారు అధునాతనమైన ఎస్‌డీఆర్ఎఫ్ పరికరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ శ్రీధర్ రాజా, బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ పాడ్య, ఆర్. ఐ లు , ఆర్.ఎస్. ఐ లు, బెటాలియన్ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

# కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్‌పై ఏసీబీ దాడి

- కొత్తగూడెంలోని బంధువుల ఇళ్లలో సోదాలు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:**



తెలంగాణ లో కీలక ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ ఇన్ చీఫ్ హరీరామ్‌పై శనివారం ఏసీబీ దాడి జరిగింది. తెలంగాణ, ఏపీలోని ఆయన బంధువుల ఇళ్ల పై సైతం దాడులు జరిగాయి. లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ (కాలేశ్వరంలో) ఇంజనీర్ ఇన్ చీఫ్ భూక్య హరీరామ్ బంధువుల ఇళ్లలో శనివారం ఉదయం 5:30 నుండి ఏసీబీ డిఎస్పి వై.రమేష్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహిస్తున్నారు. విచారణ కొనసాగుతుంది. కాగా భూక్య హరీరామ్ సొంతూరు కొత్తగూడెం ఎదురుగడ్డలో ఆయనకు నివాసం ఉంది. ఆయన పై హైదరాబాదులో ఈరోజు ఏసీబీ దాడులు కొనసాగుతున్న అందులో భాగంగా ఇక్కడ కూడా దాడులు జరుగుతున్నాయి. హరీరామ్ బంధువుల ఇళ్లపై హైదరాబాద్ సహా మొత్తం 15 చోట్ల ఏసీబీ దాడులు, ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తిలో సైతం ఈ రోజు దాడి జరిగింది.

# కాంగ్రెస్‌కు చెరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయి

**- ఈ సారి కేసీఆర్ రావడం ఖాయమే**

**- విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి వనమా**



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:

పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని స్వర్ణయుగంగా తీర్చిదిద్దిన కేసీఆర్ ను ఎందుకు గెలిపించుకోలేకపోయామని, కాంగ్రెస్ మాయమాటల్లో పడి తాము ఘోరంగా మోసపోయామని ప్రజలు బాదపడుతున్నారని, ఖచ్చితంగా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... అధికారం కోసం అలివి కానీ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోగా రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ సక్రమంగా చేయకుండా మహిళలకు, కూలీలకు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రాక్షస, దుర్మార్గపు, అవినీతి పాలన మాకొద్దని అన్ని వర్గాల ప్రజలు చీదరించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మాకు లాభం కలుగుతుందని ప్రజలు ఎన్నో ఆశలతో ఓటేసి అధికారం అప్పచెప్తే ప్రజల బతుకులు బాగు చేయకపోగా ఆగం ఆగం చేశారని ఈ దిక్కుమాలిన ప్రభుత్వం ఎప్పుడు పోతుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారని మల్ల టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలంతా అధికారంలోకి రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. 42 ఏళ్ల తన రాజకీయ జీవితంలో రేవంత్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదని ఎందరో ముఖ్యమంత్రుల వద్ద పనిచేశానని కానీ ఇలాంటి సిఎం ని చూడలేదని ఆయన అన్నారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన మాటలు మాట్లాడటం లేదని, అత్యంత నీచంగా మాట్లాడుతూ ప్రజల్లో పరుచనైపోయారని, ఇలాంటి వ్యక్తి నా మనం ఎన్నుకున్నదని ప్రజలు పడుతున్నారని, మంత్రులు కూడా ఎవరికి వారే యమునా తీర్లాగా వ్యవహరిస్తున్నారని ఒక్కొక్కళ్ళు ఒక స్టేట్మెంట్ ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, వనమా రాఘువేందర్రావు, పట్టణ మండల అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, మల్లెల శ్రీరామ్ మూర్తి, పూసల విశ్వనాథం, కాంపల్లి కనకేష్, మల్లెల రవిచంద్ర, మడివి సరస్వతి, డిష్ నాయుడు, కొత్వాల సత్యనారాయణ, దొడ్డ సురేష్, బత్తుల మధుచంద్, కాల్వ ప్రకాష్ రావు, దాసరి నాగేశ్వరరావు, మార్గం గురవయ్య, భూక్య చందు నాయక్, సమ్మయ్య గౌడ్, జూపల్లి దుర్గాప్రసాద్, కొత్త హర్ష, ముత్యాల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు క్షమించరాని నేరం





**- తీవ్రవాదుల దిష్టిబొమ్మలకు ఉరి తో క్యాండిల్ ర్యాలీ**

**- అమరవీరుల స్తూపం వద్ద దిష్టిబొమ్మల దహనం**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:

జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనను నిరసిస్తు పెద్దిరెడ్డి గోపి, నమ్మి జగదీశ్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్ ఆధ్వర్యంలో 500 మందితో కలిసి తీవ్రవాదుల దిష్టిబొమ్మలను ఉరికి వేలాడదీసి స్థానిక రైతు బజార్ నుండి రైల్వేస్టేషన్, సూపర్ బజార్ మీదుగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారత్ మాతాకీ జై, పాకిస్తాన్ డౌన్ డౌన్, టెర్రరిజం నశించాలనే నినాదాలతో భారీ క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి చంపేయడం క్షమించారని నేరమని పేర్కొన్నారు. అమాయక భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సరైనది కాదన్నారు. ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల చొరబాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## మృతులకు ఆత్మశాంతి కోసం ర్యాలీ

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



పాల్వంచ గోల్డ్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో శనివారం స్వచ్ఛందంగా షాపుల బంద్ పాటించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పాక్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. శ్రీ ధనలక్ష్మి జువెలరీ లంక రాము, శ్రీ లక్ష్మి జువెలరీ పసుపు రాము శ్రీజల్లరీ ప్రవీణ్, గోల్డ్ షాప్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది.

## ఉగ్ర ఘటనపై ప్రదర్శనలు

చంద్రుగొండ ప్రభాతవార్త :

కాశ్మీర్లో జరిగిన ఉగ్ర ఘటనపై అగ్ర ఆవేశాలు ఉవ్వెత్తిన ఎగిసి పడుతున్నాయి మండల కేంద్రం చంద్రుగొండలో శనివారం రాత్రి మాల మహానాడు. జామాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించారు కాశ్మీర్ గట్టన్నాను తీవ్రంగా ఖండించారు ఆందోళనలకు ఎండి షబ్బీర్ హుస్సేన్ రాయి రాజా బడుగు శంకర్. వెంకటేశ్వర్లు ఎండి షబ్బీర్ హుస్సేన్ నాయకత్వం వహించినారు






## పెద్దమ్మగుడిలో ఘనంగా రుద్రహోమం

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:



మాస శివరాత్రి పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీకనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి దేవాలయం ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు రుద్రంహోమం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని యాగశాలలో ఈ హోమం జరిగింది. ముందుగా మేళతాళాలతో, వేద మంత్రాలతో అమ్మవారి స్వామివారి ఉత్సవ మూర్తులకు దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చి మంటపారాధన, గణపతి హోమం తదితర పూజలు నిర్వహించారు. శనిత్రయోదశి సందర్భంగా ఆలయంలో శనీశ్వరునికి తైలాభిషేకం నిర్వహించారు.



## ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం పాల్వంచ టౌన్ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. పచ్చటి కాశ్మీర్ అందాలను చూడటానికి వెళ్లిన పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల్ని కఠినంగా అణిచివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది . ముస్లింలకి హిందువులకి మధ్యలో గొడవ లాగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్త, చనిపోయిన తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాలకి పార్టీ సానుభూతి తెలియజేస్తుంది తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కాకుండా కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థలు గట్టి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీడిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి పార్టీ పట్టణ కార్యదర్శి పి తులసీరామ్ కార్యవర్గ సభ్యులు వి సత్యవాణి ఎస్.కె నిరంజన్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి చిటికెన ముసలయ్య టౌన్ కమిటీ సభ్యులు వింజరాములు సీనియర్ నాయకులు కే కృష్ణమూర్తి బాస నారాయణ సోమలింగం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి బిఆర్ఎస్ సభ విజయవంతం కోరుతూ మోటార్ సైకిల్ ర్యాలీ




మధిర ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీ రజతోత్స వ బహిరంగ సభ విజయవంతం కోరుతూ పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో వార్డుల్లో జెండా దిమ్మల వద్దపార్టీ పతాక ఆవిష్కరణలు నిర్వహిస్తూ శ్రేణులను సమాయత్తం చేసే చర్యలు చేపట్టారు. పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ మధిర టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ నాయకులు చేతుల మీదుగా అమరవీరుల స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి చేతులమీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు శ్రేణులు పాల్గొన్నారు. మొండితోక జయకర్ ఆధ్వర్యంలో: పార్టీ జిల్లా నాయకులు మోనిక దయాకర్ ఆధ్వర్యంలో గ్రామాలలో నేటి సభ విజయవంతం చేయాలని ప్రచారాన్ని నిర్వహించారు. భారీ ఎత్తున జన సమీకరణకు కృషి చేస్తున్నారు.

## ఘనంగా శ్రీవారికి సర్వాంగాభిషేకాలు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని పల్లకిలో మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఈ.కృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 26 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం జూన్ 9 నుండి జూన్ 14వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టులలో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగ కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగ ఉన్న బ్యాంకు మేనేజర్స్, లీడ్ బ్యాంకు మేనేజర్ మరియు ఆర్థిక సంస్థల అధికారులు ఈనెల 29వ తారీకున 11 గంటలకు జిల్లా కోర్ట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశంను నిర్వహించడం జరుగుతుందని, కావున ఆయా అధికారులు ఈ సమావేశమునకు హాజరుకావాలని తెలిపారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో ఎన్ ఐ ఆక్ట్ కేసులను (చెక్ బౌన్స్ కేసులు) రాజీ కొరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు వారు మరియు చిన్న చిన్న ఆర్థిక సంస్థలు, ప్రతివాదులు అందరు వారి సంబంధిత కోర్టులకు వెళ్లి రాజీ కొరకు ప్రయత్నం చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు.

## పెహల్గాం ఉగ్ర దాడిలో మృతులకు నివాళి



మధిర ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

కాశ్మీర్లోని పెహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదుల నిరంకుశత్వ దాడిలో బలైన 25 మంది పర్యాటకులకు విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఎడిఇ అనురాధ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అమరులైన వారికి జోహార్లు తెలియజేస్తూ, ఉగ్రవాద చర్యలను రూపుమాపాలని కోరుతూ, భారతదేశం సమైక్యతకు నిదర్శనమని ఏ దేశం భారతీయుల మధ్య విద్వేషాలను పెంచలేదని నినదించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్. మైథిలి మామునూరు ఏఈ వి. గణేష్ మరియు విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ సిబ్బందిలతో పాటు మధిర టౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు సెక్షన్ల విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని అమరులకు నివాళి అర్పించారు.

## ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయాలి



మధిర ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరను చెల్లించి కొనుగోలు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కోరారు. శనివారం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం త్వరితగతిన కాంటాలు వేసి ఎగుమతి ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించిన ఆయన కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతున్నదా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.




## చదువుల తల్లికి చేయూత

బోనకల్, ప్రభాతవార్త:



మండలం పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు గౌతమి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 కి గానూ 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన విషయం తెలుసుకున్న బోనకల్లు మండలం రాపల్లి గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, అతని సోదరుడు హర్షిక ఆగ్రోస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ తోట నాగకృష్ణ లు గౌతమిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోనకల్ మాజీ జడ్పిటిసి బానోతు కొండ ఇచ్చిన పిలుపుమేరకు గౌతమి కి ఆర్థిక సహాయంగా 10000 రూపాయలను అందించినట్లు తెలిపారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి తల్లిదండ్రులు మరణించిన పట్టు విడవకుండా చదివి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించడం అంటే ఆషామాషీ విషయం కాదన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని గౌతమి నిరూపించిందన్నారు. ప్రస్తుత యువత గౌతమిని ఆదర్శంగా తీసుకొని ఉన్నద శిఖరాలకు ఎదగాలని వారు సూచించారు. రాబోయే రోజుల్లో కూడా గౌతమికి సహాయ సహకారాలు అందిస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గౌతమిని సన్మానించిన వారిలో సాయి, తరుణ్ , తదితరులు పాల్గొన్నారు.

## నేడే పెద్దమ్మ తల్లి బోనాల పండగ

- ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి
- బోనాలు చెల్లించనున్న భక్తులు

ప్రభాతవార్త ముదిగొండ :



ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కులస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మతల్లి వార్షికోత్స వం రోజున బోనాలు సమ ర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాల మధ్య పురవీధులగుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రదేశాలనుండి ముదిరాజ్ కులస్థుల బంధువులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకుంటారు.





నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలుతున్న..

# గులాబీ దళం

**బీఆర్ఎస్ పాతికేళ్ల ప్రస్థానం**
**పడుతూ లేస్తూ నిలదొక్కుకోలేకపోతుంది**
**వలస నేతలు వస్తూ పోతున్నారు**
**బీఆర్ఎస్‌లో గ్రూపు తగాదాలు**



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

ఉద్యమాల గుమ్మం పోరాటాల ఖిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లా. తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఖమ్మం నుంచి మొదలుకొని సింగరేణి గనుల్లో రగిలిన ఉద్యమం కొత్తగూడెం కేంద్రంగా ఉవ్వేత్తున తెలంగాణ ఉద్యమం ఎగిసిపడింది. తెలంగాణ ఉద్యమానికి ఉమ్మడి జిల్లా కేంద్ర బిందువు అయినప్పటికి ఇక్కడున్న రాజకీయ పక్షాలు కొన్ని సమైక్యవాద నినాదాన్ని ఎత్తడంతో ఉద్యమకారులకు తెలంగాణ వాదులకు ఎప్పుడు సైద్ధాంతిక సంఘర్షణ జరుగుతూ ఉండేది. 2001 ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావన ఈ జిల్లాలో ఆ పార్టీకి సరైన పట్టు లభించలేదు. అటు తర్వాత ఈ 25ఏళ్లలో అనేక పోరాటాలు ఉద్యమాలు తెలంగాణ కోసం జరిగాయి. తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయం నుంచి తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో పట్టు సాధించలేకపోయింది. 2009 నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో సిద్దిపేటలో నిరవధిక ఆమరణ నిరాహార దీక్షకు కేసీఆర్ బయలుదేరగా కరీంనగర్ జిల్లా అలుగునూరు వద్ద పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి వరంగల్ మీదుగా ఖమ్మం తీసుకువచ్చారు. ఖమ్మంలో మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా కోర్టు రిమాండ్‌కు పంపింది. ఖమ్మంలో తెలంగాణ ఉద్యమం బలహీనంగా ఉందని ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్యతో పాటు సమైక్యవాదుల వాదనలు విని పోలీసులు కేసీఆర్‌ను ఖమ్మంకు తరలించారు. ఈ సందర్భంగా సింగరేణి గనుల్లో పనిచేసి కార్మికులు కేటిపిఎస్ ఉద్యోగులతో పాటు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమం మిన్నంటింది. అన్ని గ్రామాల్లో తెలంగాణ వాదం బలంగా వినిపించింది. బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్, బిజేపి, సిపియంఎల్ పార్టీ తెలంగాణ ఉద్యమాన్ని తమ భుజ స్కందాలపై వేసుకున్నాయి.


ఆనాటి పాలకులు తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేసేందుకు అక్రమ కేసులతో పాటు నిర్బంధాలు, ఆరెస్ట్లు, లాఠీచార్జీలు సైతం ఉద్యమకారులపై చేశారు. అయినప్పటికి తెలంగాణ ఉద్యమం పాలకుల వెన్నులో వణుకుపుట్టించింది. ఈ ఉద్యమం ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు పాకి ఉవ్వెత్తున లేస్తుందనే భయంతో కేసీఆర్‌ను ఖమ్మం నుంచి హైద్రాబాద్‌కు తరలించారు. సమైక్యవాదులు ఈ ఉద్యమాన్ని నిలువరింపలేకపోయారు.

**– బీఆర్ఎస్ పాతికేళ్ల ప్రస్థానం –**

బీఆర్ఎస్ ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు ఉమ్మడి జిల్లాలో పట్టు సాధించలేకపోయింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ఉద్యమ సమయంలోను ఈ జిల్లాలో వేళ్ల మీద లేక్కపెట్టుకొనే నాయకులు మాత్రమే ఉండేవారు. తెలంగాణ ఉద్యమం బలంగా ఉన్నప్పటికి బీఆర్ఎస్ పార్టీ పట్టు సాధించలేకపోయింది. 2014 కంటే ముందు ఎన్నికల్లో పోటి చేసేందుకు అభ్యర్దులు కూడా దొరికేవారు కాదు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2014లో జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో ఆపార్టీ నుంచి ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి మాత్రమే జలగం వెంక్రటావు ఒక్కరు మాత్రమే గెలుపొందగా మిగిలిన అనేక చోట్ల నామ మాత్రపు ఓట్లు మాత్రమే లభించాయి. అటు తర్వాత వైసిపిలో ఎంపీగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆపార్టీని టిఆర్ఎస్ విలీనం చేసి పార్టీలో చేరిపోయారు. అలాగే రాజకీయ ఉద్దండుడైన తుమ్మల నాగేశ్వరరావు సైతం టిఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీ పదవి పొంది మంత్రిగా పనిచేశారు. తదనంతరం 2018 ఆసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఖమ్మం నియోజకవర్గం నుంచి ఒక్కరే అభ్యర్ధి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపొందారు. అటు తర్వాత జరిగిన స్ధానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాల్లో గెలుపొంది కైవసం చేసుకుంది. తిరిగి 2023 జరిగిన ఎన్నికల్లో సైతం భద్రాచలం నుంచి ఒక్కరే తెల్లం వెంక్రటావు గెలుపొందారు. ఈయన ఎన్నికల అనంతరం తిరిగి కాంగ్రెస్ తీర్ధం పుచ్చుకున్నారు. 2014 నుంచి 2023 జరిగిన ఎన్నికల్లో ఒక్కరే అభ్యర్థి గెలుపొందినప్పటికి గెలిచిన వారంతా ఎక్కువ మంది టిఆర్ఎస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. పదవులు పొందడం, అధికారాన్ని అనుభవించడం, ఆర్థికంగా బలపడడం వంటి కార్యక్రమాలకు మాత్రమే కొందరు నేతలు పరిమితం అవటంతో పార్టీ ఈ జిల్లాలో బలోపేతం కాకుండా పోయింది.

**– మూడు ముఠాలు ఆరు గ్రూపులు –**

టిఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా అవతారం చెందిన తర్వాత ఈ జిల్లాలో ఆ పార్టీ పరిస్థితి ఎవ్వరికి పుట్టిన బిడ్డమ్మా ఎక్కి ఎక్కి ఏడుస్తుంది అన్న చందంగా తయారైంది. పదవులు పొంది ఆర్థికంగా బలపడ్డ నేతలు పార్టీని పట్టించుకోవడం లేదు. తాజా మాజీలు అప్పుడప్పుడు జిల్లాకు వచ్చి మొక్కుబడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో పార్టీ పూర్తిగా గ్రూపు తగాదాల్లో మునిగిపోయింది. నేడు పార్టీ పరిస్థితి మూడు ముఠాలు, ఆరు గ్రూపులుగా తయారైంది. కేసీఆర్ వరంగల్ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లా నుంచి కార్యకర్తలను తరలించాలని పిలుపునిచ్చినప్పటికి కొంతమంది నేతలు ఫోటోలకు ఫోజులిచ్చి మొఖం చాటేసి తిరుగుతున్నారు. మరికొం దరి నేతలు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ స్వయంగా అన్ని నియోజకవర్గాలకు సభకు అయ్యే ఖర్చును వాహనాల్లో జనం తరలింపు అయ్యే ఖర్చును సైతం స్వయంగా చెల్లించారు. జిల్లాలోని బీఆర్ఎస్ నేతలు సమైక్యంగా ఉండి పార్టీ నడిపిస్తే మినహా బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో తిరిగి పట్టు సాధించడం కష్టమవుతోంది.




# పొంచి ఉన్న ప్రమాదం







**-దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద కృంగిన అప్రోచ్ రోడ్డు**
**-గోదావరి వరదల సమయంలో బ్యాంకింగ్ కరకట్ట గండి పడే అవకాశం**
**-ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలంటున్న నదీ పరివాహక ప్రాంత ప్రజలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం వద్ద బ్రిటిష్ హయాంలో గోదావరి, నావిగేషన్ కెనాల్ మధ్య నిర్మించిన హెడ్‌లాక్స్ అప్రోచ్ రహదారి కృంగింది. గోదావరి వరదల సమయంలో వరద బ్యాంకింగ్ కరకట్టకు అనుబంధంగా నిర్మించిన ఈ అప్రోచ్ రోడ్డు కృంగడంతో వరదల సమయంలో ప్రమాదం పొంచి ఉంది. దీనికి మరమ్మత్తులు చేపట్టకపోతే వరదల సమయంలో గండి పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అప్రోచ్ రోడ్డుకు గండి పడితే దుమ్ముగూడెం పరిసర ప్రాంతాలు మొత్తం గోదావరి వరదలకు కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. 1986వ సంవత్సరంలో వచ్చిన వరదల్లో బ్రిటిష్ వారు నిర్మించిన హెడ్‌లాక్స్ వద్ద వరదలకు అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోగా ... హెడ్‌లాక్స్ మాత్రం వరదల్లో కొట్టుకువెళ్ళకుండా నిలబడింది. దుమ్ముగూడెం గ్రామంలోనికి వెళ్ళే ప్రధాన రహదారి అవ్వడం వల్ల ఆనాటి రాజకీయ నాయకుల ఒత్తిడితో త్వరిత గతిన అప్రోచ్ రోడ్డును నిర్మించారు. ఇటీవల గత కొన్ని సంవత్సరాల క్రితం హెడ్‌లాక్స్‌కు పక్కనే ఆర్అండ్‌బీ శాఖ నావిగేషన్ కెనాల్‌పై సుమారు రూ.2కోట్ల నిధులతో మరో వంతెనను నిర్మించింది. దీంతో బ్రిటిష్ వారు నిర్మించిన హెడ్‌లాక్స్ అప్రోచ్ రహదారి నిర్లక్ష్యానికి గురైంది. ఆ గ్రామంలోనికి వచ్చిపోయే వాహనాలన్ని కొత్తగా నిర్మించిన వంతెనపై నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. బ్రిటిష్ వారు నిర్మించిన హెడ్‌లాక్స్ శిథిలావస్థకు చేరి అప్రోచ్ రోడ్డు కూడా ఇటీవల కృంగిపోయింది.

**-బ్యాంకింగ్ కరకట్ట పటిష్ట పరచాలి**

గోదావరి వరదల సమయంలో దుమ్ముగూడెం పరిసర ప్రాంతాలకు వరద నీరు రాకుండా హెడ్‌లాక్స్‌కు అటుఇటు ఉన్న వరద బ్యాంకింగ్ కరకట్ట కృంగిపోవడంతో పెనుప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టకపోతే వరదల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురోవాల్సి వస్తుంది. 2022వ సంవత్సరంలో హెడ్‌లాక్స్‌కు కొంత సమీప దూరంలో బ్యాంకింగ్ కరకట్టకు గండి పడుతుండడంతో వరదల సమయంలో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తమై ఇసుక బస్తాలతో బ్యాంకింగ్ కరకట్టను తాత్కాలికంగా పటిష్టపరచడంతో పెను ప్రమాదం తప్పింది. మరలా అటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ అప్రోచ్ రోడ్డు గట్టిగా పటిష్ట పరచాలని ఆ ప్రాంత విజ్ఞప్తి చేశారు.

# సేవాభావమే డాక్టరేట్‌కు బాటలు





**- సేవలు పలించి డాక్టరేట్ వరించి**
**- సేవల ఫలితం... డాక్టరేట్ అందలం**
**- అరోరా స్కూలాఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరికి అరుదైన గౌరవం**

పాల్వంచ, ఏప్రిల్ 26 - ప్రభాతవార్త:

నలుగురికి సేవ చేయాలనే గుణం అతనిది... అదే డాక్టరేట్‌కు బాటలు వేసింది.. అరోరా స్కూలాఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలకు అరుదైన గౌరవం దక్కింది. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ చెన్నై ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం అందజేశారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో హరిబాబుకి పలువురి ప్రశంసల వర్షం కురిపించారు. ఇదే స్ఫూర్తితో సేవలు మరింత విస్తృతం చేస్తానని, తనపై బాధ్యత పెరిగిందని హరిబాబు వెల్లడించారు...

ఓ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు పూర్తి చేసుకుని ఇంతింతై వటుడింతై అన్న చందంగా తాను సంపాదించిన దానిలో సమాజ సేవకు ఉపయోగిస్తూ, తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిస్తూ అరుదైన గౌరవం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు....పాల్వంచ పట్టణంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి తిరుణ హరిబాబు తెలుగు రాష్ట్రాల్లో విద్య, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు తమిళనాడు రాష్ట్రం కు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి( ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ ) ఆధ్వర్యంలో శనివారం డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ అరుణ్ చిన్న దురయ్, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ నరసింహ మూర్తి, డాక్టర్ రవి కుమార్ ల చేతులు మీదుగా డాక్టరేట్ గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ బాల్యం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న తనం నుంచి పడ్డ కష్టాలు అతన్ని ఉంటది గౌరవ పురస్కారాన్ని అర్హుడిగా మార్చాయి అన్నారు. అనుకున్నది సాధించడం చదువుకునే వయసు నుంచి అలవాటని, అందుకే విద్యా సంస్థలు స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా అందుబాటుకి విద్యను తీసుకొచ్చా అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చదువుకునే విద్యార్థులకు ఆర్థికంగా సహకరిస్తున్నామన్నారు. ఎంబీబీఎస్, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు కడుతున్నట్లు గుర్తు చేశారు. గణితంలో స్వయంగా ఇంటర్మీడియెట్ పుస్తకం రచించినట్లు హరిబాబు తెలిపారు. వీటితో పాటు వృద్ధులకు తన వంతుగా దుస్తులు, అన్నదానం ఇతరత్రా సహాయం అందిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో విద్యా, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్నమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. హరిబాబు డాక్టరేట్ అందుకోవడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# జీవ వైవిధ్యంలో పశు వైద్యుల సేవలు గొప్పవి



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మూగ జీవాలతో పాటు ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటంలో పశువైద్యుల పాత్ర కీలకం**
**ప్రపంచ పశువైద్య దినోత్సవంలో రక్త దానం చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, ఏప్రిల్ 26, ప్రభాత వార్త:

పశు పాలకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణ దాతలుగా, జీవవైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశువైద్యుల సేవ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే నని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం స్థానిక డిపిఆర్సీ భవనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పశువైద్య దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, అక్కడ ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో కలెక్టర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవాళికి ప్రత్యక్షంగా ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళసేవలను మననం చేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. మన దేశంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయమని, దీంతోపాటు పశుపోషణ వారి మనుగడలో కీలకమైనదని అన్నారు. వ్యవసాయంతో పాటు, వ్యవసాయ ఆధారిత పనులు చేసే సాంప్రదాయం మన దేశంలో ఉండేదని, వ్యవసాయంలో వాతావరణం, ఇతర ప్రతికూల పరిస్థితుల్లో నష్టం వస్తే రైతులు, పశుపోషణ, అనుబంధ రంగాలతో నిలద్రొక్కుకునే వారని తెలిపారు. బ్రిటిష్ వారు వచ్చాక, వాణిజ్య వ్యవసాయం వైపు మొగ్గుజూపి, స్థానిక వ్యవసాయాన్ని నాశనం చేసి, సాంప్రదాయం మెల్ల మెల్లగా తగ్గుతూ వచ్చిందని అన్నారు. ఆహార భద్రతను నిర్ధారించడం, జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడం, జంతువుల ఆరోగ్యం, శ్రేయస్సు ను ప్రోత్సహించడంలో పశువైద్య నిపుణుల గొప్ప బాధ్యతను గుర్తించడం కోసం ఈ రోజు వేదికగా ఉంటుందన్నారు. పశువైద్యులు చేసే పని ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పశుసంవర్ధక శాఖను ఆదుకునే బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని, గ్రామీణ పశుకేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణం చేస్తామని, కావాల్సిన పరికరాలను అందజేస్తామని కలెక్టర్ అన్నారు. సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. కె. వెంకటనారాయణ, జిల్లాలో పశుసంవర్ధక శాఖ పరిస్థితి, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకుని పశువైద్యులు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి కి సంతాపంగా రెండు నిమిషాలు మోనం పాటించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన రక్తదాన శిబిరంలో పశువైద్యులతో పాటు, జిల్లా కలెక్టర్ కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురంధర్, పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డా. శ్రీరమణి, రాష్ట్ర పశువైద్యుల సంఘం అధ్యక్షులు డా. రమేష్ బాబు, పశువైద్య అధికారుల సంఘం అధ్యక్షులు డా. శ్రీనివాస శెట్టి, ఏడి లు డా. కిషోర్, డా. ప్రదీప్, డా. ఉపేందర్, డా. రాజా, వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి చెరువు కాల్వపై వంతెన నిర్మాణం చేయాలి

**- సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్26 :
పోచంపల్లి చెరువు కాల్వపై వంతెన నిర్మాణం చేయాలని సీపీఎం మణుగూరు మండ కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండల పగిడేరు గ్రామంలో జరిగిన సీపీఎం ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చెరువు కాల్వపై బ్రిడ్జీ లేకపోవడంతో వర్షాకాలంలో రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే కాల్వపై వంతెన నిర్మాణం చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు మంచినీటి సమస్యతో అల్లాడిపోతున్నారని, మిషన్‌భగీరథ పైప్‌లైన్ల ద్వారా మంచినీరు నామమాత్రంగానే వస్తుందని, పూర్తిస్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కుంజా రాజా, కుంజా నర్సింహారావు, రాజు, పాపారావు, యుగంధర్, ప్రసాదరావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సమ్మిట్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్26 :




పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం హైదరాబాద్ హైటెక్‌సిటీ నోవాటెల్‌లో నిర్వహించిన భారత్‌సమ్మిట్ డెలివరింగ్ గ్లోబల్ సిస్టం కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.

## 30న భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**- తాసిల్దార్ సిహెచ్ సుధాకర్**

కామేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఈనెల 30న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ శనివారం తెలిపారు. ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం,నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.సదస్సులో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,సంబం ధిత జిల్లా ఉన్నతాధికారులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపా రు.మండల పరిధిలోని రైతులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు విరివిగా పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సింగరేణి హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్26 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణిసేవాసమితి, వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో రాజుపేట పీకే-1 ఇంక్లైన్ ఏరియా ప్రజలకు డాక్టర్ శేషగిరిరావు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఓసీ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్ ఆర్.భాస్కర్‌రావు, స్టాఫ్‌నర్సు భవానీ, నాగసాయి, బానుప్రసాద్, భూక్యా గౌరి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం(ఎంపీ) మల్లెల సుబ్బారావుకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం జీఎం(ఎంపీ) మల్లెల సుబ్బారావును ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ నెల పదవీవిరమణ పొందనున్న సందర్భంగా మణుగూరు ఏరియాకు విచ్చేసిన మల్లెల సుబ్బారావును ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసాచారి, సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్వరం సర్వే

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్26 :
మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపల్లిలో ఇంటింటి జ్వరం సర్వే నిర్వహించారు. ప్రతిఇంటిలోని వారికి రక్తపరీక్షలు నిర్వహించారు. జ్వరపీడితులకు మందులు అందజేశారు. అదేవిధంగా రేగులగండి, విప్పలగుంపు, ఖమ్మంతోగు, బుడుగుల గ్రామాల్లో ఫీవర్‌సర్వే నిర్వహించనున్నట్లు హెల్త్‌ఎడ్యుకేటర్ వరగాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, కృష్ణ, శైలజ, రోజా, పుష్ప, రాధ తదితరులు పాల్గొన్నారు.






## ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా నిరసన

పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 26:



ఇటీవల జరిగిన ఉగ్రవాదుల దాడిలో ప్రాణాల కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ మండల పరిధిలోని జానంపేట గ్రామంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొని స్వతంత్ర భారతదేశంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలు కొనసాగనివ్వమని, ఉగ్రవాదుల అంతమందించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలకు అనుగుణంగా మద్దతు ఇస్తూ భారతదేశ ఐక్యతను చాటుతామని తెలిపారు. ఎప్పటికి భారతదేశాన్ని ఏ ఉగ్రవాద సంస్థ ఏమీ చేయలేదని 140 కోట్ల భారతీయులం ప్రభుత్వ నిర్ణయాలకు కట్టుబడి ఉన్నామని తెలుపుతూ ముక్తకంఠంతో భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, పార్టీల నాయకులు, పౌరులు పాల్గొన్నారు.

## కట్టువాగు, మొట్లవాగు అభివృద్ధి పనులకు రూ.83.25లక్షలు

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్26 :



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టువాగు, మొట్లవాగుల అభివృద్ధి పనులతో పాటు మణుగూరు పట్టణంలోని వరదముంపు ప్రాంతాలు నీటమునగకుండా చర్యలు చేపట్టేందుకు సింగరేణి సంస్థ తమవంతు బాధ్యతగా రూ.83.25లక్షల నిధులు మంజూరుచేయడం జరిగిందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మున్సిపల్‌కమిషనర్ పర్యవేక్షణలో మొట్లవాగు, కట్టువాగు పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 25న జిల్లా కలెక్టర్‌తో ఎంవోయూ చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణప్రాంతం నీటమునగకుండా అభివృద్ధి చేయడంతో పాటు పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గతేడాది కట్టువాగు పూడికతీత పనుల కొరకు సీఎస్ఆర్ నిధులు రూ.10లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, మణుగూరు ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌లు పాల్గొన్నారు.



# ముచ్చర్లలో గుండెపోటుతో యువకుడు మృతి

- పెళ్లి రోజే తిరిగిరాని లోకాలకు...
- తీవ్ర విషాదంలో కుటుంబం

కామేపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:




గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నా యి.షేక్ పాషా (30) ఆటో ట్రాలీ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.మధ్యాహ్నం రెండు గంటలకు కూలీలను మిరప తోట దగ్గర నుంచి ఇంటికి తీసుకు వచ్చాడు. గుండెలలో నొప్పి రావడంతో స్థానిక వైద్యుడు వద్దకు తీసుక వెళ్ళగా ఖమ్మం వెళ్ళాలని సదురు వైద్యుడు పాషా కు సూచించాడు.దీంతో ఖమ్మం వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.పాషా హసీనా దంపతుల పెళ్లిరోజు కూడా శనివారమే కావడంతో కుటుంబమంతా ఆనందంగా గడపాల్సి న సమయంలో పా షా మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.మృతునికి ఇద్దరు పిల్లలు కలరు.పాషా మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర సంతాపా న్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని కోరారు. కాగా బాధిత కుటుంబాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించారు.పాషా మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరిపురపు రవి, కనకపుడి వీరస్వామి, వరికొల్లు సైదులు, రేగళ్ల రాము, గాడేపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# వీడో పెన్షన్‌లు అందించిన జియం

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పని చేసిన మాజీ ఉద్యోగి యండి. తాజుద్దీన్ భార్యలకు శనివారం ఏరియా జియం వీసం. కృష్ణయ్య విడో పెన్షన్ ఆర్డర్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తాజుద్దీన్ కు ఇద్దరు భార్యలు కావడంతో వితంతువు పెన్షన్ కోర్టుకు వెళ్లడంతో వారికి సంబందించిన వితంతు పెన్షన్ మంజూరు కాలేదన్నారు. ఏరియా మేనేజ్మెంట్ ప్రత్యేక శ్రద్ధ వహించి 30 సంవత్సరాల క్రితానికి సంబంధించిన పెన్షన్ వివరాలను అందిస్తూ రీజినల్ కమిషనర్ సీయంపియఫ్ విభాగం వారితో సంప్రదించి తాజుద్దీన్ భార్యలైన యాకూబ్ బి, కారిమునిసా బేగం లకు రావాల్సి న పెన్షన్ ఆర్డర్లు మంజూరు చేపించడం జరిగిందన్నారు. అనంతరం రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి సంబంధించిన పెన్షన్, సియంపిఎఫ్ వివరాలను సకాలంలో అందించడంతో సీయంపిఎఫ్ క్లెయిమ్ సకాలంలో రావడంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించిన ఫైనాన్స్ డిపార్ట్మెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, గుర్తింపు సంఘ జనరల్ సెక్రటరీ లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘ నేత జి.యాదగిరి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల నిర్వహణ

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త:



ఇల్లందు సింగరేణి హై స్కూల్ లో వేసవి సెలవుల్లో భాగంగా 7, 8, 9వ తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు పూర్తి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించినట్లు ఏరియా జియం వీసం. కృష్ణయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28వ తేదీ నుంచి స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ను సంప్రదించాలన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకై హెడ్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయండి

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



ఇల్లందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, సిఐటియు, టి యు సి ఐ, హెచ్ఎంఎస్, ఇఫ్టు, టీజేఏసీ, సికె హెచ్ పి ఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష,ధర్నాను జయప్రదం చేయాలని పిలుపుమేరకు శనివారం ఇల్లందు జే కే సివిల్ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ, రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు 8 సంవత్సరాలుగా పెరగలేదన్నారు. సింగరేణిలో రెండుసార్లు పర్మినెంట్ కార్మికుల వేతనాలు పెరగాయన్నారు. గత ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులకు 30 కేసీఆర్ గవర్నమెంట్ పెంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి 17 నెలలు గడిచిన వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు లేకపోవడం వలన కష్టంగా ఉందని నిరసనగా ఈనెల 30 వ తారీఖు నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ఉదయం 9 గంటలకు నిరసన తో పాటు మహా ధర్నాను కూడా జయప్రదం చేయాలని, ప్రతి సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు చలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ తరలిరావాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి మే 1న కార్మికుల జీతాలు పెంచకుంటే నిరవధిక ఆందోళనలకు పిలుపు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, మంజు, విజయ, రాజేశ్వరి, ఫాతిమా, తరుణ్, జమున, గంగా, సైదా, బాబురావు, దుర్గ, లింగమూర్తి,సుమన్, కిరణ్ పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియా సింగరేణి రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు లోపు వయసు కలిగిన పిల్లలకు ఈ నెల 29 నుంచి సాయంత్రం 5:30 గంటల నుంచి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జియం వీసం. కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పట్టణ విద్యార్థిని, విద్యార్థులు 18 సంవత్సరాలలోపు వయసు కల్గి ఆసక్తి ఉన్న వారు జియం కార్యాలయం పర్సనల్ విభాగంలోని సేవా సమితి నందు సంప్రదించాలని కోరారు. ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో ఫుట్ బాల్ 25 మంది, బాస్కెట్ బాల్ 20 మందికి నిపుణులైన శిక్షకులచే కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపును అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కన్నులపండుగగా శ్రీశ్రీశ్రీమహంకాళి అమ్మవారి జాతర






-తన్మయత్వంతో పులకరింపజేసిన దేవతల వేషధారణలో ఉన్న నృత్యాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఎటపాక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవాలు దేవరబాలుడు బంటు రాజుయాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభమవ్వగా ... శనివారం ముగిసాయి. గురువారం అమ్మవారికి



గంగాభిషేకం, నూతన వస్త్రాలంకరణ, శుక్రవారం 120 డజన్ల గాజులు, 120 కేజీల కుంకుమలతో కుంకుమాభిషేకం, భక్తులకు తాంబూల వాయినం వంటి క్రతువులు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సాయంత్రం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం కన్నులపండుగగా సాగింది. దేవతల వేషధారణలో ఉన్న వారి నృత్యాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. కాళికమాత వేషధారణలో ఉన్న వ్యక్తి మహిళాసురుడి కడుపును చీల్చి పేగులు మెడలో వేసుకున్న సన్నివేశాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. ఈ మహోత్సవాన్ని వీక్షించేందుకు భక్తజనులు భద్రాచలం పట్టణం నుంచే కాకుండా ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల నుంచి, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి, వరంగల్ జిల్లాల నుంచి పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ప్రతి యేడు అమ్మవారి జాతరలో పాల్గొనడం తమ పూర్వజన్మసుకృతంగా భావిస్తామని భక్తులు తెలిపారు. చివరి రోజు పోతురాజుకు భోనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## రజతోత్సవ సభకు సకాలంలో బయలుదేరండి

**- మానె రామకృష్ణ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం కమలాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ ఉత్సవాల సందర్భంగా పార్టీ కార్యాకర్తల ఆధ్వర్యంలో పార్టీ గులాబీ జెండాను పార్టీ భద్రాచలం నియోజకవర్గ బాధ్యులు మానే రామకృష్ణ ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా పల్లెల్లో తెలంగాణా ఇంటి పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని ప్రతిఒక్కరు వరంగల్లు లో జరిగే 25 వ వసంతాల రజతోత్సవా సభకు రావటానికి ఉత్సాహంగా ఉన్నారని, ఈసభ తోటి ప్రతి కార్యకర్త ఒకసైనికుడిలా పార్టీ కోసం పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషా, మాజీ ఎంపీపీ పార్టీ మహిళ సంగం నాయకులు రేసు లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, పార్టీ యూత్ కమిటీ కన్వీనర్ కో.కన్వీనర్లు లంక శివ, వాగే కిట్టు, పునేం సురేష్, వర్శ పడగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలు విరమింపజేసిన డిటీ రామ్ నరేష్

**సార పాక, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



సారపాక గాంధీనగర్ లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కొరకు గాంధీనగర్లో గత 11 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంబేద్కర్ కమిటీ సభ్యులు మహిళలు వారికి విగ్రహ ప్రతిష్ట జరిగే విధంగా చూస్తామని బూర్గంపాడు ఎమ్మార్వో అంబేద్కర్ సంఘ సభ్యులకు భరోసా కల్పించారని అందుకు మీరు దీక్ష విరమింప చేయాలని కోరగా అంబేద్కర్ కమిటీ సభ్యులందరూ ఒప్పుకొని దీక్ష రిమింప చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్ అంబేద్కర్ కమిటీ సభ్యులు మహిళలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్రం శ్రీనివాసరావు, ఇరుగు ఈశ్వరయ్య కొట్టే అనిల్ కుమార్, సూది పాక పున్నయ్య, గాడిద రాంబాబు, కాకాటి కొండయ్య, కోటమర్తి శ్రీనివాస్, సేపూరి ఈశ్వర్, గాడిద రాఘవులు, గంట సాయి, కువ్వారపు నరసింహారావు, గాడిద మోహన్ రావు, గంట మస్తాన్, కోటి, జన్ను కుమారు స్వామి, మహిళా నాయకులు ఇస్రం సుశీల, సూది పాక ఈశ్వరమ్మ, గాడిద స్వరూపారాణి, కాకాటి అచ్చమ్మ, గాడిద లలిత, గంటా నాగమణి, తేలూరి వరలక్ష్మి, మోదుగు సుజాత, ప్రత్యూష, గాడిద వెంకటరమణ, అనూష, పూజ, కంచర్ల భారతి, ఇసంపల్లి వెంకటమ్మ, ఇరుగు వెంకటమ్మ, రత్నమ్మ,, వేల్పుల భారతి, కొంగ అమృతమ్మ, కొట్టే మహేంద్ర, తోకల జ్యోతి, మేకల శేషమ్మ, గోనె రేణుక, పప్పుల జయ, రేణుక, మేనక, తదితర మహిళలు అంబేద్కర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాహుల్ లో ఉచిత వేసవి శిక్షణా శిబిరం

**చర్ల, ఏప్రిల్ 26, ( ప్రభాతవార్త ) :**



రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో ఉచిత శిక్షణ శిబిరం పేరుతో అనేక విభాగాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ వేసవి సెలవులలో రాహుల్ విద్యాలయం ప్రిన్సిపల్ వర్మ రాజు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరం శనివారం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేశవ రావు హాజరై ప్రసంగించారు. మారుమూల ఏజన్సీ ప్రాంతంలో విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు వేసవి సెలవులలో సైతం ఉచితంగా కంప్యూటర్స్, క్రికెట్, కుట్టు శిక్షణ వంటి పలు విభాగాలలో ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం యాజమాన్యంను ఆయన అభినందించారు. ప్రతీ సంవత్సరం ఉచి త శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్న రాహుల్ విజ్ఞాన్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.ఎన్ కుమార్, ప్రతిభకు అభినందనలు



తెపారు. మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కంప్యూటర్ క్రికెట్ కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలిన రాముడు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ నీలి నందు ఎస్ కే షాజహాన్ సి.వి రమణ మాతా రమణయ్య జవ్వాది రవికుమార్ హరిచరణ్ భారతి ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఎం .వి. ఎల్ నరసింహారావు బి క్రాంతి కుమార్ ఎస్.కె ఉస్మాన్ కె.ప్రదీప్ ఎ.బోస్ బాబు రాజా లావణ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీరువా వితరణ

**దమ్మపేట రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**



దమ్మపేట మండల కేంద్రం లో గల జ్యూడిషల్ కోర్ట్ నందు వాసవి క్లబ్, గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో దారా రామ చంద్రయ పద్మావతి ల జ్ఞాపకార్థం వారి కుమారుడు దారా మల్లికార్జున రావు భానుమతి లు దమ్మపేట కోర్ట్ కి బీరువా అందచేశారు. ఈ సందర్భంగా కోర్ట్ జడ్జి భవాని మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు ఎనలేనివి అని రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు, క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, సెక్రటరీ ప్రదీప్, అత్తులూరి పురుషోత్తం, దారా యుగంధర్, జగదీష్, కోర్ట్ సిబ్బంది లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామికుల హక్కులకోసం పోరాడేది సిఐటియు ఒక్కటే




**దమ్మపేట ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

సంపదసృష్టి కర్తలు శ్రామికులేనని, శ్రామికుల హక్కులకోసం నిబద్ధతతోటి పోరాటంచేస్తుంది సిఐటియు మాత్రమేనని సిఐటియు మాజీనాయకులు అశ్వారావుపేట మాజీ సర్పంచ్ కొక్కెరపాటి పుల్లయ్య, సిఐటియుజిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అన్నారు. సిఐటియు జిల్లా క్లాసులు దమ్మపేటలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపదసృష్టికర్తలైన శ్రామిక లను విస్మరించి కేంద్రప్రభుత్వం కార్పోరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తుందని అన్నారు. దేశఅభివృద్దికి కీలకమైన వ్యవసాయ, పారిశ్రామిక ,సేవారంగాలను పూర్తిగా ధ్వంసం చేస్తుందని విమర్శించారు. దేశసంపదను కొద్ది మంది సంపన్నులకు దోచిపెడుతున్న ప్రభుత్వ విధానాలపై రైతులు, కార్మికులు వ్యవసాయ కార్మికులు ఐక్యంగాపోరాటంచేయాలని పిలుపునిచ్చారు. స్కీమ్ వర్కర్లకు కనీసవేతానాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలు ఇచ్చి తీవ్రమైన శ్రమ దోపిడిని ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని విమర్శించారు. కార్మిక చట్టాలను నీరుగార్చి దోపిడిని తీవ్రతరంచేసే విధానాలవల్ల దేశప్రగతి బలహీన పడుతుందని అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలు, కార్మికుల సమస్యలను మరుగున పెడుతుందని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ ద్వార దేశ ఆర్థిక వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తుందని అన్నారు. ప్రైవేటీకరణ విధానాలు రిజర్వేషన్లకు గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు. క్లాసుల ప్రారంభంకార్యక్రమానికి సిఐటియు అశ్వారావు పేట నియోజకవర్గం కన్వీనర్ పిట్టల అర్జున్ అధ్యక్షత వహించారు. రెండు రోజులక్లాసులకు సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీను, చెన్నకేశవులు, నిమ్మల మధు, నరసింహారావు సూరమ్మ, కృష్ణవేణి, భారతి యామిని తదితరులు పాల్గొన్నారు.




## పేటలో బంద్ విజయవంతం

**- జాతీయ జెండాలతో భారీ ర్యాలీ**



**అశ్వారావుపేట రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

జమ్మూ కాశ్మీర్లో పహల్గన్ లో జరిగిన ఉగ్రవాదుల కాల్పులకు నిరసనగా శనివారం అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో అన్ని రకాల వ్యాపారస్తులు సంపూర్ణ బంద్ పాటించారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్ రోడ్ సెంటర్ నుండి అన్ని రకాల వ్యాపారస్తులు కులమతాలకు అతీతంగా, అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ బిఆర్ఎస్, బీజేపీ, టీడీపీ, సిపిఎం, సీపీఐ, జనసేన, ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో పాకిస్తాన్ డౌన్ డౌన్ హిందుస్తాన్ జిందాబాద్ పాకిస్తాన్ ఖబడ్దర్ అంటూ భారీగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నీ పార్టీలా రాజకీయా నాయకులు వ్యాపారస్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**అశ్వారావుపేట రూరల్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

స్థానిక వికెడీవిఎస్ కళాశాల లోని 202425 వ సంవత్సరాలలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను టిఆర్ఎస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో 993 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందించారు. అలాగే అత్యధిక మార్కులు సాధించిన 17 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యలో రాణించే వారికి ప్రపంచంలో ఎక్కడైనా మంచి విలువ వస్తుందని, చదువు అనేది కష్టంతో కాదు ఇష్టం తో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చని, మీరు ఇలాగే చదివి మరింత ఉన్నత స్థానానికి చేరాలని కోరారు. అలాగే విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ ను అందించే కళాశాల ప్రిన్సిపాల్ శేషు బాబుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ రావు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, మండల నాయకులు తాడేపల్లి రవి, యువజన విభాగం మోటూరి మోహన్, దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దార మల్లికార్జున్ రావు, ప్రిన్సిపల్ శేషు బాబు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రగతి కోసమే భూ భారతి: ఎమ్మెల్యే రాందాస్ నాయక్...

- సమగ్ర భూమి హక్కుల కల్పన కోసమే నూతన భూ భారతి చట్టం..

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

కొణిజర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో భూ సమస్యలు పరిష్కరించి,ప్రజల ప్రగతికి బాటలు వేయడం కోసమే నూతన భూ భారతి చట్టం తెచ్చామని స్థానిక వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం కొణిజర్ల మండల కేంద్రంలో నూతన భూ భారతి చట్టంపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించే గొప్ప సదుద్దేశంతో స్థానిక అదనపు తహసీల్దార్ జి రాము అధ్యక్షతన, నిర్వహించిన ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆర్డీవో జి నరసింహా రావు, స్థానిక వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం మొట్టమొదటిసారి నిరుపేదలందరినీ వారి పేదరికం బయటికి తేవడంకోసం లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ఆతదనంత పరిణామంలో వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం గత రెవెన్యూ చట్టాలకు తూట్లు పొడిచి నూతనంగా తెచ్చిన సాదా బైనామా, ధరణి వంటి చట్టాలతో అక్రమంగా వేల ఎకరాలు దోచుకున్నదని, పేదల భూములు అన్యాక్రాంతం కాబడ్డవని,అట్టి ప్రజా వ్యతిరేక భూ చట్టాలను నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బిఆర్ఎస్ తెచ్చిన రెవెన్యూ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని ప్రక్షాళన చేసి, ప్రజా పాలనలో భాగంగా



ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చేందుకు భూ సమస్యలన్నీ పరిష్కరించి ప్రజల ప్రగతికి బాటలు వేయాలనే దృఢ సంకల్పంతో నూతన భూ భారతి చట్టాన్ని తెచ్చామని, దీని ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ పరిష్కరించబడతాయని, భూమి అన్న ప్రతి ఒక్కరికి పూర్తి హక్కులతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వబడుతాయని తెలిపి,ఇట్టి చట్టాన్ని ప్రజలందరూ సంపూర్ణంగా సద్వినియోగించుకొని భూ సమస్యలు పరిష్కరించుకొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరికీ సమగ్రమైన భూహక్కు పత్రాలు అందించట కొరకే నూతన భూ భారతి చట్టం లక్ష్యం అని, ప్రజలకు ఏ విధమైన సందేహాలున్నా రెవిన్యూ అధికారులను అడిగి నివృత్తి చేసుకోవచ్చని,ఇతర సందేహాలు సలహాలు కావాలన్నా, కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకమైన భూ భారతి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రోజా రాణి,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు అశోక్ కుమార్, రమేష్, వ్యవసాయ అధికారి బాలాజీ, మాజీ ఎంపీపీ గోసు మధు, కొణిజర్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు,కోసూరి శ్రీనివాసరావు,పునాటి బాబూరావు, చెరుకుమల్లి రవి, తెలుగుదేశం పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు తాత సుధాకర్, సిపిఐ నాయకులు దొండపాటి రమేష్, యర్రా బాబు, సిపిఎం నాయకులు బొంతు రాంబాబు,తాళ్లపల్లి కృష్ణ,చెరుకుమల్లి కుటుంబరావు,పలువురు నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలు గ్రామాల అధికారులు, ప్రజలు హాజరైనారు.

# భూ సమస్యల పరిష్కారమే భూభారతి చట్టం

- రైతులకు భూ హక్కులు కల్పించడమే ప్రధాన ఉద్దేశం

- వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్

కారేపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన ప్రభుత్వం భూభారత్ చట్టాన్ని అమలులోకి తెచ్చిందని రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని వైరా శాసనసభ్యులు మాలోత్రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో వై ఎస్ ఎన్ గార్డెన్ యందు భూభారత్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు.గతంలో ఉన్న వీఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు.రైతులు ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతోరైతులు ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు, రూ. 500 బోనస్ అందజేస్తున్నదని తెలిపారు. 2 లక్షల వరకు ఋణాలున్న రైతులకు రుణమాఫీ చేశామన్నారు.నియోజకవర్గంలో పోడు భూములకు పట్టాలు ఇచ్చిన వారికి వ్యవసాయం కొరకు 5 వేలకు పైగా బోర్లు వేయించినట్లు అన్నారు. ఇంకనూ పోడు భూములకు దరఖాస్తులు మిగిలివుంటే, పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రైతుపక్షపాతి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. భూ భారతి చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ ప్రక్రియ, వారసత్వ భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు



అవగాహన కల్పించారు. వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ చేయాలని, తర్వాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకున్నామని, దీని వల్ల వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు.భూ హక్కుల రికార్డుల్లో తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునేందుకు గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ కోర్టులను ప్రవేశ పెట్టిందని అన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని అన్నారు. భూ హక్కుల రికార్డు మ్యుటేషన్ దరఖాస్తులను 30 రోజుల లోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో దరఖాస్తు ఆటోమేటిక్ గా ఆమోదం పొందుతుందని అన్నారు.నూతన భూ భారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, చట్టం ప్రకారం మనం దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం త్వరగా సాధ్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సంపత్ కుమార్ ఎంపిడివో సురేందర్, మండల వ్యవసాయ అధికారి శంకర్ ఆర్ఐ నరసింహారావు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై ముమ్మరంగా సర్వే

కామేపల్లి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త :



కామేపల్లి మండల పరి ధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ముమ్మరంగా కొనసా గుతుంది.తొలుత ఆదర్శ గ్రామం పొన్నెకల్ గ్రామంలో 59 మంది లబ్ధిదారులను గుర్తించి పనులు కొనసాగిస్తుండగా, మిగిలిన 23 గ్రామ పంచాయ తీలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోటాలో 557 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి క్షేత్రస్థాయిలో పంచాయతీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు.మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామంలో ఎంపీవో ,తాళ్లగూడెం పంచాయితీ ప్ర త్యేక అధికారి పి.ప్రభాకర్ రెడ్డి శనివారం సమగ్ర సర్వే నిర్వ హించి లబ్దిదారులను ఎంపిక చేశారు.ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ అర్హులను గుర్తించి ఉన్నత అధికారులకు సమాచారం పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లగూడెం పంచాయతీ కార్యదర్శి విజయ్, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,మాజీ వార్డు సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య,పారిశుద్ధ్య కార్మికుడు పెరుగు వెంకటేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా,ఏప్రిల్26,ప్రభాతవార్త:



వైరా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అభిమాన సంఘం రాష్ట్ర నాయకుడు గ్రంధి ప్రవీణ్‌కుమార్ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. వైరా బస్టాండ్‌లో 250 లీటర్ల మజ్జిగన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు గ్రంధి ప్రవీణ్ ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పేదలకు, నిరుపేదలకు సహాయం అందించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రంధి ప్రవీణ్‌కు స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా వాసవి క్లబ్ అధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు, సెక్రటరీ జీవివి.రవికుమార్, కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ రీజనల్ ఆఫీసర్ శ్రీలత, జిల్లా వాసవి క్లబ్ నాయకులు పెనుగొండ ఉపేందర్‌రావు, తాటికొండ రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, ఏదునూరి సీతారాములు, కట్ల సంతోష్, పొదిలి హరినాథ్, మిట్టపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన

**కల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**




తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కొత్త చట్టాన్ని ప్రవేశ పెట్టిన తెలంగాణ భూభారతి (భూముల హక్కుల నమోదు) చట్టం 2025 అవగాహన శిబిరాలు తెలియజేయుట గురించి, ఈ చట్టంపై ప్రజల్లో, రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో కల్లూరు మండల ప్రధాన కేంద్రంలో డీఎస్పీ ఫంక్షన్ హాల్, చంద్రుపట్ల రోడ్, కల్లూరులో ఈ నెల 29 ఉదయం 9.00 గం. ల నుండి మధ్యాహ్నం 12.00 గం. ల వరకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కల్లూరు తహశీల్ధార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, రైతు సంఘాలు, పత్రికా, ఎలెక్ట్రానిక్ మిత్రులు హాజరు కావాలని కోరారు.

# వినియోగదారుల కోసమే 1912 టోల్‌ఫ్రీ నంబర్

## - వాట్సాప్ చాట్‌బాట్ అందుబాటులోకి

## - కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్

**కొత్తగూడెం, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:**




విద్యుత్ వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ తో పాటుగా కొత్త ఫీచర్ "వాట్సాప్ చాట్ బాట్"ను అందుబాటులోకి తీసుకువచ్చామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మహేందర్ తెలిపారు. ఇందులో మొదటగా వినియోగదారులు తమ మొబైల్ నుండి వాట్సాప్ లో 7901628348 నంబర్ కు హాయ్ అని చాట్ చేయగానే హాయ్ గిబివిశిదీదిలి కాల్ సెంటర్ కు స్వాగతం అని వచ్చి అందులో రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అని వస్తుంది. అందులో రిజిస్టర్ కంప్లైంట్ ఎంటర్ చేయగానే విత్ యూనిక్ సర్వీస్ నంబర్, విత్‌అవుట్ యూనిక్ సర్వీస్ నంబర్, ప్రీవియస్ మెను వస్తుంది. ఇలా విత్ యూనిక్ సర్వీస్ నంబర్ ఎంటర్ చేయగానే వినియోగదారుని విద్యుత్ సర్వీస్ వివరాలు వస్తాయి. ఇలా వివరాలను ఓకే చేయగానే కంప్లైంట్ కు సంబంధించిన వివిధ రకాలు సవివరంగా మెనూ లో కనపడుతాయి. అందులో కంప్లైంట్ కు సంబంధించి సబ్ టైప్ లేదా చాట్ విత్ ఏజెంట్ వస్తుంది. ఇలా ఏజెంట్ తో చాట్ చేయవచ్చు లేదా కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని చెప్పారు. కంప్లైంట్ ఐడి తో ఒక నంబర్ జెనెరేట్ అయ్యి మీ ఫిర్యాదు నమోదు చేయబడుతుంది. తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అధికారికి నివేదించబడిందని అని వినియోగదారునికి సమాచారం రూపకంగా మెసేజ్ వెళ్తుందని తెలిపారు. అలా భవిషత్తులో కంప్లైంట్ ఐడి తో వినియోగదారుని సమస్యను ట్రాక్ చేసుకోవచ్చని చెప్పారు. కంప్లైంట్ పూర్తి అయ్యిన పిదప వినియోగదారునికి సమాచారంతో పాటు ।జుళిళీ ద్వారా కాల్ వెళ్తుంది. అలాగే సమస్య పరిష్కరించిన తర్వాత ఫీడ్‌బ్యాక్ ఇవ్వమని అడుగుతుంది లేదా సంతృప్తి చెందని యెడల మరల కంప్లైంట్ రిఓపెన్ చేయమని అడుగుతుందని చెప్పారు. వెబ్ సైట్ లో "వాట్సాప్ ఐకాన్" కనిపిస్తుందని ఆ ఐకాన్ క్లిక్క్ చేసుకొని చాట్ చేయవచ్చని చెప్పారు. వినియోగదారునికి ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా సాంకేతికతను అందిపుచ్చుకుని సత్వర విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి "వాట్సాప్ చాట్ బాట్" ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. అలాగే టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు.

# సత్తుపల్లి బంద్ సంపూర్ణం...

## - ఉగ్రదాడిని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో బంద్...

**సత్తుపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**



జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి మారణ హోమం సృష్టించిన ఉగ్రముఖను శిక్షించాలని బిజెపి తీవ్రంగా ఖండించింది. ఈ ఉగ్రవాదులు దాడుల్లో చనిపోయిన ఎందరో హిందువుల కుటుంబాలకు అండగా ఉండేందుకు బిజెపి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లి బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈ బందుకు పట్టణంలోని వివిధ వర్తక, వాణిజ్య, వ్యాపార, సంఘాలకు చెందినవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉగ్రదాడులను నిరసిస్తూ వ్యాపార దుకాణాలను బంద్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, పుల్లారావు యాదవ్ లో మాట్లాడుతూ ఇస్లామిక్ ఉగ్రవాదం పై ఉక్కు పాదం మోపుతామని వారికి సహకరించిన గుంటనక్కలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. ఈ బంద్ కి సహకరించిన సత్తుపల్లి పట్టణం లోని దుకాణదారులకు, ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. కాశ్మీర్ లో జరిగిన దాడిని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం వదిలిపెట్టదని ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతామని ఉగ్రవాదులకు సహకరించే పార్టీలను, వ్యక్తులను దేశం వదిలి పారిపోయేలా చేస్తామని వారు అన్నారు. ఈ దేశంలోని ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డు నియంత్రణ చట్టం వంటివి తెచ్చి ముస్లిం వర్గానికి మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా జరిగిన ఈ ఉగ్రదాడిని ఖండిస్తున్నామని వారు అన్నారు. బంద్ కి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వేంసూర్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పర్శ రాంబాబు, కృష్ణయ్య, సత్తుపల్లి బిజెపి మండల కార్యదర్శి శాలి శివకృష్ణ, సిహెచ్ వసంతరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మంద శివకృష్ణ యాదవ్, తెనాలి అశోక్ కుమార్, మెరుగు శేషగిరిరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగస్వామి, సుబ్రమణ్యం, కార్తీక్ యాదవ్, రాము, రేచర్ల చందు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ స్వర్ణోత్సవ సభకు తరలిరండి...

## - జెండా దిమ్మెల ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే

**సత్తుపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఆదివారం నిర్వహించి తలపెట్టిన పార్టీ స్వర్ణోత్సవ బహిరంగ సభ వేడుకకు ఊరు, వాడ, పల్లె నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఏంసూరు మండలాల్లోని రేజర్ల, ఎన్టీఆర్ నగర్, గాంధీ నగర్, దుద్దేపూడి పలు గ్రామాల్లో పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జండా దిమ్మెలను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ ఏర్పడి పార్టీ25 సంవత్సరాలయి నా సందర్భంగా గతంలో కానీ విని ఎరగని స్థాయిలో ఏర్పాటుచేసిన ఈ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని నేడు కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారే తప్ప అభివృద్ధి శూన్యం అని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు కోసం పూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కె రఫీ మల్లూరు అంకమ్మరాజు వల్లభనేని పవన్ రఘు వీరపనేని రాధికా బాబి అనిల్ తదితర పార్టీ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.






# ముగిసిన ప్రపంచ దేశాల సదస్సు...

## - హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**



హైదరాబాద్ నోవాటల్ హోటల్ లో రెండొవ రోజు శనివారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెంక్షన్ భారత్ సమిట్ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రపంచ దేశాలకు చెందిన 100 మందికి పైగా ప్రతినిధులు హాజరు కాగా చివరి రోజు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు ఈ దిగువ అంశాలపై ఆమె ప్రసంగించారు. విభేదాలను అధిగమించేందుకు సమ వైభవం పై చర్చ పై ప్రసంగించారు. వాతావరణ న్యాయం ఆర్థిక న్యాయం ఆ నిశ్చితాకాలంలో ఎలా సాధించాలో దానిపై సుదీర్ఘంగా ఎమ్మెల్యే ప్రసంగించారు. శాంతి న్యాయం మరియు బహుళ ధ్రువ ప్రపంచంలో వాటి ప్రాధాన్యతపై, దేవాలయాల పునర్నిర్మానంపై, మహిళా స్వయం సహాయక సంఘాలు పనితీరు తదితర అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆంగ్ల భాషలో సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ భారత్ సమిత్ సదస్సులో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తోపాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.



# వెంకటేశ్వరస్వామికి మకర తోరణం ఏర్పాటుకు రూ.50 వేలు వితరణ ఇచ్చిన ఇమ్మడి ప్రసాద్

**సత్తుపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్లో ఏంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ. 50 వేలు ఖర్చుతో పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇమ్మడి ప్రసాద్, పుష్పవతి దంపతులు మకర తోరణం ఏర్పాటు చేయించారు. దీనిని శనివారం ఆలయ కమిటీ నిర్వాహకుల ద్వారా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేశారు. పట్టణ ప్రముఖులు ఇమ్మడి రంగారావు తరపున తన కుమారుడు డాక్టర్ ప్రసాద్ ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతలు ఇమ్మడి రంగారావు, ప్రసాద్, పుష్పావతి లను ఆలయ కమిటీ నిర్వాహకులు చల్లగుళ్ళ శ్రీనివాస్, దోసపాటి ప్రసాద్ అభినందించారు.

# వరంగల్ బిఆర్ఎస్ సభకు పాలేరు నుంచి 15వేల మంది తరలింపు

**-రజతోత్సవసభను విజయవంతం చేయండి**

**-పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ వెల్లడి**



నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బిఆర్ ఎస్ రజతోత్సవసభకు పాలేరు నియోజకవర్గం నుంచి 15వేల మందిని తరలించనున్నట్లు పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్‌రెడ్డి వెల్లడించారు. కనీవినీ ఎరుగని రీతిలో వరంగల్‌లో బిఆర్ఎస్ రజతోత్సవసభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ రజతోత్సవసభను బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు స్దానిక విలేకరులతో కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. బిఆర్ఎస్ రజతోత్సవసభకు పార్టీ శ్రేణులు అందరూ ప్లాన్ చేసుకుని సభస్దలికి చేరుకోవాలని ఆయన చెప్పారు. ఇది ఆరంభ మాత్రమేనని జనమే చెబుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉంది అనేది ప్రజలే చెబుతున్నారని ఆయన అన్నారు. ఇంతకు ముందు ఎలా చేసామో, ఇక ముందు కూడా అలాగే చేస్తామని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో గతంలో ఎలా ఉందో ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోళ్ళు లేవని, ఎక్కడ చూసినా ధాన్యం రోడ్ల పైన ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోళ్ళను అధికారులు వేగవంతం చేయాలని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ రజతోత్సవసభకు బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు అధికసంఖ్యలో తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, అనగాని నర్సింహారావు, ఎస్‌కే.హుస్సేన్,గొలుసు రవి, ఎండి వాజిద్, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, మాదాసు ఆదాం, వంశీ, ప్రసాదు, కోదాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు భూదార్ కార్డులు ఏర్పాటు

**-భూ భారతితో సమస్యలు వేగవంతంగా పరిష్కారం**

**-ఎస్డీసి పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:





దేశ ప్రజలకు ఆధార్‌కార్డు ఉన్నట్లే రైతులకు భూదార్ కార్డులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు ఎస్డీసి పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడించారు. భూ భారతి చట్టంతో రైతుల భూసమస్యలు వేగవంతంగా పరిష్కారమౌతాయని ఆమె చెప్పారు. భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. శనివారం శంకరగిరితండా, మూటాపురం, పైనంపల్లి గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సులను ఆమె తనిఖీ చేసారు. భూసమస్యలకు సంభందించి ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిష్టర్‌లు, ధరఖాస్తుదారులకు ఇస్తున్న రసీదులు, ఏయే సమస్యల పై ధరఖాస్తులు వస్తున్నాయనేది ఆమె పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి ధరఖాస్తులు చేసుకున్న రైతులతో సమస్యలను ఆమె అడిగి తెలుసుకుని భూ భారతి చట్టం పై అవగాహన కల్పించారు. తమ భూముల విషయంలో రైతులకు ఉన్న అభద్రతా భావాన్ని తావునీయకుండా జవాబుదారీతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టంను ప్రభుత్వం చేపట్టడం జరిగిందని ఆమె చెప్పారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా భూ భారతి చట్టం ఉందని ఆమె తెలిపారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన నేలకొండపల్లి మండలంలోని మూటాపురం, శంకరగిరితండా, పైనంపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి వచ్చిన భూసమస్యల ధరఖాస్తులను అధికారులు స్వీకరించి రసీదులను అందచేసారు. శంకరగిరితండాలో జరిగిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలకు సంభందించి 63మంది, మూటాపురం గ్రామంలో 103మంది, పైనంపల్లి గ్రామంలో 200 మంది ధరఖాస్తులు అందచేసారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆరైలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# యువజన కాంగెస్ ఆధ్వర్యంలో క్రొవ్వత్తులతో శాంతి ర్యాలీ

నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

కశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ నేలకొండపల్లి నందు శనివారం రాత్రి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల ఆంజని ఆధ్వర్యంలో కాంగ్రేస్, యువజన నాయకులు, కార్యకర్తలు క్రొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పౌరులు మృతి చెందటము పట్ల వారు సంతాపం వ్యక్తం చేస్తూ ర్యాలీ జరిపారు. ఉగ్రదాడి లో మృతి చెందిన వారికి గాను ఒక్కో కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం యాభై లక్షలు ఏక్స్రేషియా ఇవ్వడం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా కేంద్రం సరైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య,



శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, మైసా శంకర్, మామిడి వెంకన్న, యడవల్లి సైదులు, దోసపాటి చంద్రశేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, దండా సత్యనారాయణ, ఖాజామియా, యడవల్లి నాగరాజు, గోపి ఉపేందర్, కడియాల నరేష్, సూరేపల్లి రవి, యడవల్లి హూస్సేన్, కోమ్మరబోయిన సీతా, చెరువు స్వర్ణ, లక్కం ఏడు కోండలు, గెల్లా జగన్ మోహన్ రావు, కందిమళ్ల హరిబాబు, అనంతు సత్యనారాయణ, సూరేపల్లి రామారావు, మక్తాల రామక్రిష్ణ, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి శ్రీనివాసరావు, నర్సయ్య, చిట్యాల సైదులు, వాకా శ్రీనాథ్, కొమ్మూరి నరేష్, కైలాసపు వెంకటేష్, మోర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## మే డే వేడుకలను జయప్రదం చేయండి

తల్లాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



139వ మే డే వేడుకలను జయప్రదం చేయాలని టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తల్లాడలో శనివారం 139వ మే డే వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారబోతున్నందున కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా మాట్లాడుతూ మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను దేశ కార్మికవర్గం నిర్వహిసుస్తుందని, ఈ సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, అన్ని తరగతుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పఠాన్ నాగుల్‌మీరా, జి. వెంకటేశ్వర్లు, కిషోర్, నాగయ్య, సురేష్, రామకృష్ణ, వెంకటి, గోసవీడు నాగేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడికి మాతృ వియోగం

తల్లాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గంటల వెంకటాచారి కి మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి గంటల వెంకట నర్సమ్మ (85) గుండెపోటుతో మృతిచెందగా కుర్నవల్లిలో విషాదం అలుముకుంది. ఈమె గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం ఆమెను ఆసుపత్రి నుండి ఇంటికి డిశ్చార్జి చేయించి కుర్నవల్లికి తీసుకురాగా గుండెపోటుతో మృతిచెందింది. ఈమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అలాగే వెంగన్నపేటలో శనివారం తెల్లవారుఝామున దొడ్డా నర్సింహారావు (50) అనే రైతు గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయనకు భార్య, కుమార్తెలు ఉన్నారు.

**పలువురు పరామర్శ...**

గంటల వెంకట నర్సమ్మ మరణ వార్త తెలియగానే మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కటికి కిరణ్‌కుమార్, వారాల అజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలూరి వెంకట కోటారెడ్డి, అన్నెం కోటారెడ్డి, పోతురాజు కోటయ్య, శేషగిరిరావు, భూక్యా అంజయ్య తదితరులు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.



# సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుపరచాలి




**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, భూభారతి చట్టం లను సమర్థవంతంగా అమలు పరచాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, భూభారతి చట్టం, జలసంచై జన్ భాగి దారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు మరియు పాము పౌండ్స్ నిర్మాణం మరియు త్రాగునీటి సమస్యల పరిష్కారం పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా వచ్చిన దరఖాస్తులన్నీ త్వరితగతిన పరిశీలన చేపట్టి అర్హుల జాబితా రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఆయా కార్పొరేషన్ల వారీగా క్షేత్రస్థాయిలో బ్యాంకర్లతో కలిసి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న వారికి వ్యవసాయ ఆధారిత యూనిట్లు స్థాపన చేసేలా అవగాహన కల్పించాలన్నారు. భూమి ఉన్నవారికి ఆయిల్ పంపు, పందుల పెంపకం, పాడి పరిశ్రమ, పవర్ లోడర్ వంటివి భూమి లేని వారికి చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పిండి మిల్లు వంటి యూనిట్లు స్థాపించడం ద్వారా వారికి లాభదాయకంగా ఉంటుందని తెలియచెప్పాలన్నారు. జల్ సెంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమం లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేపట్టిన నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి జిల్లాలో అమలులో భాగంగా రెవెన్యూ రికార్డులను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నాన్ డిఎస్ కారణాలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ భూ సమస్యల దరఖాస్తులను నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి రేషన్ కార్డ్ దరఖాస్తులు పరిశీలన మరియు ఎన్నికల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా త్రాగునీటి సమస్య ల పరిష్కారానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ లో లీకేజీ మరియు పంపుల మరమ్మత్తులు ప్రాతిపదిక మీద పూర్తిచేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్ల తో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలనే ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య తలెత్తిన వెంటనే మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకురావాలని వాటిని తక్షణమే వారు పరిష్కరించాలని ఆదేశించారు.

# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!




**- ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి : ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 26 – ప్రభాతవార్త:**

వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

